# జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

సంపుటి: 12 సంచిక: 83 సోమవారం 20-10-2025 పేజీలు: 08 వెల రూ. 3 www.epaperjournalistdiary.com

అలా బిల్డప్‌లు ఇవ్వడం నాకు నచ్చదు



8



పాఠకులకు, ప్రకటనకర్తలకు, ఏజెంట్లకు, శ్రేయోభిలాషులకు

జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

దీపావళి శుభాకాంక్షలు



## దీపావళి శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి

**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్ (అక్టోబర్ 19):**
రాష్ట్ర ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రెండేళ్ల ప్రజా పాలనలో ప్రజల జీవితాల్లో చీకట్లు తొలగిపోయాయని, అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రజల జీవితాల్లో ప్రజా ప్రభుత్వం కొత్త వెలుగులు తీసుకువచ్చిందని ముఖ్యమంత్రి అన్నారు.
చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే ఈ వెలుగుల పండుగను రాష్ట్రంలోని ప్రజలందరూ

మిగతా 2వ పేజీలో..

# గాంధీ పేరు దేశానికి పర్యాయపదం



చార్మినార్ వద్ద రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర సంస్మరణ సభ
"గాంధీ పేరు దేశానికి పర్యాయపదం" –సీఎం వ్యాఖ్య
దేశ సమైక్యత కోసం ఇందిరా గాంధీ చేసిన త్యాగం గుర్తుచేసిన రేవంత్
ఎమ్మెల్యే అర్హత వయస్సు 21 ఏళ్లకు తగ్గించే ప్రతిపాదన

02

## వ్యవసాయం దండగ కాదు.. పండగ చేయాలి

02

# అటవీ x రెవెన్యూ

- ఇంకా కొలిక్కి రాని భూముల పంచాయితీ.. రెండు శాఖల జాయింట్ సర్వేపై కొరవడిన స్పష్టత
- పదిన్నర లక్షలకు పైగా ఎకరాల్లో వివాదం ఏర్పడిందంటున్న అటవీ అధికారులు




**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్:**
రెవెన్యూ-అటవీశాఖల మధ్య నెలకొన్న సరిహద్దుల పంచాయితీ ఎంతకీ కొలిక్కి రావడం లేదు. ఈ రెండు శాఖల మధ్య కొన్నేళ్లుగా కొనసాగుతున్న భూవివాదాలు ఇప్పట్లో సమసిపోయేలా లేవు. సమస్య పరిష్కారానికి ఎప్పటికప్పుడు భూముల సంయుక్త సర్వే చేపడతామని చెబుతున్నా, అది ఆచరణలోకి రావడం లేదు. ముందుగా ఏవి అటవీ భూములు, ఏవి రెవెన్యూ భూములు అన్న దానిపై స్పష్టత సాధించే విషయంలోనే అడుగు ముందుకు పడకపోవడం గమనార్హం.

**అటవీభూమి 60 లక్షల ఎకరాల్లో...**
తెలంగాణలో 60.64 లక్షల ఎకరాల మేర తమ శాఖ భూములు ఉన్నట్టుగా రికార్డుల్లో ఉందని అటవీ అధికారులు చెబుతున్నారు. ఇందులో 49.80 లక్షల ఎకరాల భూముల్లో ఎలాంటి వివాదాలు లేకపోగా, రికార్డుల పరంగా క్లియర్‌గా

మిగతా 2వ పేజీలో..

# విద్యపై రాజీ లేదు

- అంతర్జాతీయ ప్రమాణాలతో.. నాణ్యమైన విద్యను అందించడమే మా లక్ష్యం : భట్టి విక్రమార్క

03






## నక్సలిజం నిర్మూలనలో కేంద్రం ఘన విజయాన్ని సాధించింది

నక్సల్ ప్రభావిత జిల్లాలు 125 నుంచి 11కి
గత మూడు రోజుల్లోనే 300 మందికి పైగా నక్సలైట్లు అధికారాల వద్దకు వచ్చారు : కిషన్ రెడ్డి

**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్:**
నక్సలిజం నిర్మూలనలో కొత్త మైలురాయిని చేరుకున్నట్లు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ప్రకటించారు. 31 మార్చి 2026 నాటికి దేశంలో నక్సలిజం హింసను పూర్తిగా నిర్మూలించేందుకు కేంద్రం చేపట్టిన 'ఆపరేషన్ కగార్' లో భాగంగా వందలాదిమంది నక్సలైట్లు హింస మార్గాన్ని వదిలి సాధారణ జనజీవనంలో కలవడాన్ని కిషన్ రెడ్డి స్వాగతించారు.
గత మూడు రోజుల్లోనే 300 మందికి పైగా నక్సలైట్లు అధికారాల వద్దకు వచ్చారని కిషన్ రెడ్డి తెలిపారు. ఈ లొంగుబాటులో ఎక్కువ మంది తెలుగువారూ

మిగతా 2వ పేజీలో..

# రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకు ఇది తొలి అడుగు



02

- శిల్పకళావేదికలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా లైసెన్సుల పంపిణీ
- గత ప్రభుత్వ తప్పులను సరిదిద్దుతూ రైతులకు న్యాయం
- నిరుద్యోగ యువతకు అవకాశాలు కల్పించేందుకు రెవెన్యూ సర్వే వ్యవస్థ బలోపేతం
- ప్రజల సంతృప్తిని దృష్టిలో ఉంచి సర్వేయర్లు నిష్ఠగా పని చేయాలి -మంత్రి పొంగులేటి

# మల్లోజుల, ఆశన్నలు విప్లవద్రోహులుగా మారారు

2018లో ఒకసారి పార్టీ తాత్కాలిక వెనుకంజ వేసింది
అప్పటి నుంచి మల్లోజుల బలహీనతలు బయటపడ్డాయి
2020 కేంద్రకమిటీ సమావేశంలో మల్లోజుల తప్పుడు భావజాలాన్ని లేవనెత్తారు
ఆయుధాలను వదిలిపెట్టడంపై మల్లోజుల వితండ వాదాన్ని తెరపైకి తెచ్చారు
కేంద్ర కమిటీతో చర్చించకుండానే మల్లోజుల లొంగిపోయాడు. -మావోయిస్టు కేంద్ర కమిటీ

02



## తొలి వన్డేలో టీమిండియా ఓటమి...

డీఎల్ఎస్ విధానంలో ఆసీస్ విన్
తొలి వన్డేలో టీమిండియాపై ఆస్ట్రేలియా ఘన విజయం
డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో 7 వికెట్ల తేడాతో గెలిచిన కంగారూలు
ఆసీస్ పేసర్ల ధాటికి భారత టాపార్డర్ కుదేలు
కేఎల్ రాహుల్, అక్షర్ పటేల్ పోరాటం వృథా
కెప్టెన్ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్న మిచెల్ మార్ష్
మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో ఆస్ట్రేలియా

02



# మావోయిస్టులతో సంబంధాలు తెంచుకోండి

తెలంగాణ నేతలకు బండి సంజయ్ తీవ్ర హెచ్చరిక
మావోయిస్టులతో సంబంధాలు వెంటనే తెంచుకోవాలని స్పష్టీకరణ
లేదంటే కేంద్ర ఏజెన్సీలతో బట్టబయలు చేస్తామని వ్యాఖ్య
మావోయిస్టు నేత భూపతి లొంగుబాటు తర్వాత తాజా పరిణామం
కొందరు నేతలకు మావోయిస్టులతో రహస్య ఒప్పందాలున్నాయని భూపతి ఆరోపణ
2026 మార్చి నాటికి నక్సలిజాన్ని నిర్మూలిస్తామని స్పష్టీకరణ



02



## దీపావళి శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి

**మొదటిపేజీ తరువాయి**

ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని అన్నారు. దీపాల కాంతులతో ప్రతి ఇంటింటా సుఖ సంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. పర్యావరణానికి హాని కలిగించకుండా చిన్నా పెద్దలందరూ ఆనందంగా పండుగ జరుపుకోవాలని, ప్రమాదాలకు తావు లేకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.



## రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకు ఇది తొలి అడుగు

- శిల్పకళావేదికలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా లైసెన్సుల పంపిణీ
- గత ప్రభుత్వ తప్పులను సరిదిద్దుతూ రైతులకు న్యాయం
- నిరుద్యోగ యువతకు అవకాశాలు కల్పించేందుకు రెవెన్యూ సర్వే వ్యవస్థ బలోపేతం
- ప్రజల సంతృప్తిని దృష్టిలో ఉంచి సర్వేయర్లు నిష్ఠగా పని చేయాలి -మంత్రి పొంగులేటి

**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్:**

తెలంగాణ రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం దీపావళి కానుకగా లైసెన్స్‌డ్ సర్వేయర్ల నియామకాన్ని అందించిందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని శిల్పకళావేదికలో సీఎం రేవంత్ రెడ్డి ప్రధాన అతిథిగా పాల్గొని శిక్షణ పొందిన సర్వేయర్లకు లైసెన్సులు పంపిణీ చేసిన కార్యక్రమానికి మంత్రి పొంగులేటి అధ్యక్షత వహించి మాట్లాడారు.


మంత్రి మాట్లాడుతూ.. "దశాబ్దాలుగా రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించేందుకు ఈ లైసెన్సుల పంపిణీ తొలి అడుగు. గత ప్రభుత్వంలో ధరణి పేరిట జరిగిన తప్పిదాలను సరిదిద్దే క్రమంలో మేము ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాం. ఇప్పటివరకు 3,456 మందికి లైసెన్సులు మంజూరు చేశాం" అని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు నిరుద్యోగ యువతకు అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో రెవెన్యూ శాఖలో సర్వే వ్యవస్థను బలోపేతం చేయడానికి నిర్ణయించామని చెప్పారు. "దీనికి 10,000 మంది దరఖాస్తు చేసుకోగా, వారిలో 7,000 మందికి శిక్షణ ఇచ్చాం. ఫీల్డ్ ట్రైనింగ్ పూర్తి చేసిన 3,456 మందిని ఎంపిక చేసి, వారికి ముఖ్యమంత్రి చేతుల మీదుగా లైసెన్సులు అందజేస్తున్నాం" అని మంత్రి వివరించారు.

గత ప్రభుత్వ హయాంలో జీపీవో వ్యవస్థ, భూభారతి, సాదా బైనామాల విషయంలో జరిగిన నిర్లక్ష్యం వల్ల సుమారు 9.80 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని ప్రస్తుత ప్రజా ప్రభుత్వం దశలవారీగా పరిష్కరిస్తోందని ఆయన తెలిపారు. "మీరు ఈ లైసెన్సులు పొందినంత సంతోషంగా ప్రజలు కూడా మీ సేవలతో సంతృప్తి చెందేలా పని చేయాలి. ప్రభుత్వ ప్రతిష్ఠను పెంచే విధంగా, ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని నిజాయితీగా వ్యవహరించాలి" అని మంత్రి పొంగులేటి సర్వేయర్లను పిలుపునిచ్చారు.

## తొలి వన్డేలో టీమిండియా ఓటమి

- డీఎల్ఎస్ విధానంలో ఆసీస్ విన్
- తొలి వన్డేలో టీమిండియాపై ఆస్ట్రేలియా ఘన విజయం
- డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో 7 వికెట్ల తేడాతో గెలిచిన కంగారూలు
- ఆసీస్ పేసర్ల ధాటికి భారత టాపార్డర్ కుదేలు
- కేఎల్ రాహుల్, అక్షర్ పటేల్ పోరాటం వృథా
- కెప్టెన్ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్న మిచెల్ మార్ష్
- మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో ఆస్ట్రేలియా

ఆస్ట్రేలియా పర్యటనను టీమిండియా ఓటమితో ప్రారంభించింది. పెర్త్ వేదికగా జరిగిన తొలి వన్డేలో ఆతిథ్య ఆస్ట్రేలియా జట్టు 7 వికెట్ల తేడాతో (డక్‌వర్త్ లూయిస్ పద్ధతి ప్రకారం) భారత్‌పై ఘన విజయం సాధించింది. కంగారూ బౌలర్ల విజృంభణకు తోడు కెప్టెన్ మిచెల్ మార్ష్ బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్‌తో రాణించడంతో ఆసీస్ సునాయాసంగా గెలుపొందింది. ఈ విజయంతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో ఆస్ట్రేలియా 10 ఆధిక్యంలో నిలిచింది. వర్షం అంతరాయం కలిగించిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఆస్ట్రేలియా బౌలింగ్ ఎంచుకుంది. ఆ జట్టు నిర్ణయం సరైనదేనని నిరూపిస్తూ పేసర్లు మిచెల్ స్టార్క్, జోష్ హేజిల్‌వుడ్ ఆరంభం నుంచే భారత బ్యాటర్లపై విరుచుకుపడ్డారు. వారి ధాటికి రోహిత్ శర్మ (8), విరాట్ కోహ్లీ (0), శుభ్‌మన్ గిల్ (10) స్వల్ప స్కోర్లకే పెవిలియన్ చేరారు. దీంతో 9 ఓవర్లలోపే భారత్ 25 పరుగులకే 3 కీలక వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. శ్రేయస్ అయ్యర్ (11) కూడా నిరాశపరిచాడు. ఈ దశలో కేఎల్ రాహుల్ (38), అక్షర్ పటేల్ (31) కాసేపు ప్రతిఘటించారు. వీరిద్దరూ ఆచితూచి ఆడుతూ జట్టు స్కోరును గాడిన పెట్టే ప్రయత్నం చేశారు. అయితే కీలక సమయంలో వీరిద్దరూ ఔటయ్యారు. చివర్లో తెలుగు ఆటగాడు నితీశ్ కుమార్ రెడ్డి (11 బంతుల్లో 19 నాటౌట్) రెండు భారీ సిక్సర్లతో మెరవడంతో, వర్షం కారణంగా 26 ఓవర్లకు కుదించిన ఇన్నింగ్స్‌లో భారత్ 9 వికెట్ల నష్టానికి 136 పరుగులు చేయగలిగింది. ఆసీస్ బౌలర్లలో హేజిల్‌వుడ్, మిచెల్ ఓవెన్, కునెమాన్ తలో రెండు వికెట్లు పడగొట్టారు. అనంతరం డక్‌వర్త్ లూయిస్ పద్ధతి ప్రకారం ఆస్ట్రేలియా లక్ష్యాన్ని 131 పరుగులుగా నిర్దేశించారు. ఈ లక్ష్య ఛేదనలో ఆసీస్‌కు శుభారంభం దక్కకపోయినా, కెప్టెన్ మిచెల్ మార్ష్ (52 బంతుల్లో 46 నాటౌట్) అద్భుత ఇన్నింగ్స్‌తో జట్టును విజయతీరాలకు చేర్చాడు. అతనికి జోష్ ఫిలిప్పే (37) చక్కటి సహకారం అందించాడు. వీరిద్దరి భాగస్వామ్యంతో ఆసీస్ విజయం ఖాయమైంది. చివరి వరకు క్రీజులో నిలిచిన మార్ష్, రెన్‌షా (21 నాటౌట్)తో కలిసి మరో 29 బంతులు మిగిలి ఉండగానే జట్టుకు విజయాన్ని అందించాడు. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్ తలో వికెట్ తీశారు. ఇరు జట్ల మధ్య రెండ్ వన్డే అక్టోబరు 23న అడిలైడ్ లో జరగనుంది.



# గాంధీ పేరు దేశానికి పర్యాయపదం

- చార్మినార్ వద్ద రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర సంస్మరణ సభ
- "గాంధీ పేరు దేశానికి పర్యాయపదం" – సీఎం వ్యాఖ్య
- దేశ సమైక్యత కోసం ఇందిరా గాంధీ చేసిన త్యాగం గుర్తుచేసిన రేవంత్
- ఎమ్మెల్యే అర్హత వయస్సు 21 ఏళ్లకు తగ్గించే ప్రతిపాదన

**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్:**

మన దేశం అన్ని మతాలు, సంస్కృతులు కలసి సహజీవనం చేస్తూ ప్రపంచానికి స్ఫూర్తినిస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ చార్మినార్ వద్ద శనివారం నిర్వహించిన రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర సంస్మరణ సభలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మంత్రులు, ఎమ్మెల్యేలతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



సీఎం మాట్లాడుతూ.. "గత 35 ఏళ్లుగా రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర నిరంతరంగా జరుగుతోంది. గాంధీ అనే పేరు ఈ దేశానికి పర్యాయపదం. తమపై పోరాడిన మహాత్మా గాంధీని బ్రిటిషర్లు ఏమీ చేయలేకపోయారు, కానీ స్వాతంత్ర్యం వచ్చిన కొద్ది నెలల్లోనే మతతత్వవాదులు ఆయనను హతమార్చారు. గాంధీని హత్య చేసినవారు బ్రిటిషర్ల కంటే ప్రమాదకరులు" అని పేర్కొన్నారు.

దేశ సమగ్రత, ఐక్యత కోసం ఇందిరా గాంధీ ప్రాణత్యాగం చేశారని సీఎం గుర్తుచేశారు. "గాంధీ కుటుంబం దేశానికి ఎప్పటికీ స్ఫూర్తి. రాహుల్ గాంధీ ఆలోచనలతోనే తెలంగాణ ప్రభుత్వం కుల గణన, సామాజిక న్యాయం, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోంది" అని తెలిపారు. ఎమ్మెల్యేల అర్హత వయస్సు 21 ఏళ్లకు తగ్గించే అంశంపై కూడా సీఎం స్పందించారు. "యువతకు రాజకీయాల్లో మరిన్ని అవకాశాలు ఇవ్వాలన్న లక్ష్యంతో అసెంబ్లీలో తీర్మానం చేస్తాం" అని రేవంత్‌రెడ్డి ప్రకటించారు.

### వ్యవసాయం దండగ కాదు.. పండగ చేయాలి

- శిల్పకళావేదికలో సర్వేయర్లకు సర్టిఫికెట్లు, లైసెన్సులు అందజేత
- "మాకు ప్రత్యేక సైన్యం లేదు.. మీరే మా సైన్యం" : సీఎం వ్యాఖ్యలు
- ధరణి చట్టంపై సీఎం రేవంత్ తీవ్ర వ్యాఖ్యలు
- రైతు లాభపడితేనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం

**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్:**

రాష్ట్రంలో వ్యవసాయ రంగం అభివృద్ధి చెందాలంటే రైతులు లాభపడే విధంగా పాలన సాగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం శిల్పకళావేదికలో శిక్షణ పొందిన సర్వేయర్లకు సర్టిఫికెట్లు, లైసెన్సులు అందజేసిన అనంతరం ఆయన ప్రసంగించారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. వ్యవసాయం దండగ కాదు.. పండగ కావాలన్నారు. రైతు లాభపడాలి.. రైతుకు అన్యాయం చేస్తే అది మన కుటుంబ సభ్యుడికి అన్యాయం చేసినట్టే అవుతుంది అని అన్నారు. దేశంలో తెలంగాణ మొదటి స్థానంలో ఉండాలని సీఎం పిలుపునిచ్చారు. "2047 విజన్ డాక్యుమెంట్ కోసం మీ సలహాలు, సూచనలు ఇవ్వండి. ప్రజలను భాగస్వామ్యులను చేసేలా చట్టాలు రూపొందిస్తాం" అని చెప్పారు. "మాకు ప్రత్యేక సైన్యం లేదు.. మీరే మా సైన్యం" అని రేవంత్ అన్నారు. రాజులు యుద్ధాలు చేసినా, కొమరం భీం చేసిన సాయుధ పోరాటం కూడా భూమి కోసం, భుక్తి కోసం జరిగిందని ఆయన గుర్తుచేశారు. "కన్నతల్లి మీద ఎంత ప్రేమ చూపిస్తామో, భూమిపై కూడా అంతే ప్రేమ చూపించాలి. భూములు లాక్కోవాలని చూసిన ప్రతీసారి తిరుగుబాట్లు వచ్చాయి. ధరణి చట్టం కొద్దిమంది దొరలకు చుట్టం అయ్యింది. ధరణి దోపిడీ నుండి మొన్న జరిగిన ఎన్నికలతో ప్రజలు విముక్తి పొందారు" అని సీఎం రేవంత్ వ్యాఖ్యానించారు.

# మావోయిస్టులతో సంబంధాలు తెంచుకోండి

- తెలంగాణ నేతలకు బండి సంజయ్ తీవ్ర హెచ్చరిక
- మావోయిస్టులతో సంబంధాలు వెంటనే తెంచుకోవాలని స్పష్టీకరణ
- లేదంటే కేంద్ర ఏజెన్సీలతో బట్టబయలు చేస్తామని వ్యాఖ్య
- మావోయిస్టు నేత భూపతి లొంగుబాటు తర్వాత తాజా పరిణామం
- కొందరు నేతలకు మావోయిస్టులతో రహస్య ఒప్పందాలున్నాయని భూపతి ఆరోపణ
- 2026 మార్చి నాటికి నక్సలిజాన్ని నిర్మూలిస్తామని స్పష్టీకరణ

**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్:**

తెలంగాణలోని కొందరు రాజకీయ నాయకులకు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రమైన హెచ్చరిక జారీ చేశారు. మావోయిస్టులతో ఉన్న సంబంధాలను వెంటనే తెంచుకోవాలని, లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు ఆదివారం 'ఎక్స్' వేదికగా ఆయన ఓ పోస్ట్ చేశారు. "తెలంగాణ రాజకీయ నాయకులు దీనిని ఒక హెచ్చరికగా పరిగణించండి. వేదికలపై ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతూ, తెరవెనుక సాయుధ గ్రూపులకు అండగా నిలుస్తున్నారని ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు వెంటనే తమ సంబంధాలను వదులుకోవాలి. లేదంటే వారిని బట్టబయలు చేస్తాం. కేంద్ర దర్యాప్తు సంస్థల చర్యలు కేవలం మావోయిస్టు కేడర్‌తోనే ఆగిపోవు" అని బండి సంజయ్ తన పోస్ట్‌లో గట్టిగా హెచ్చరించారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా మార్గదర్శకత్వంలో అవినీతి, నేరాలు, తీవ్రవాద సంబంధాలను కాపాడుతున్న శక్తులను కేంద్రం కనికరం లేకుండా అణిచివేస్తుందని ఆయన తెలిపారు. "సమస్యలో భాగమైన వారు ఎంత పెద్దవారైనా సరే.. పక్కకు తప్పుకోండి. దేశ అంతర్గత భద్రత విషయంలో తప్పు వైపు నిలబడితే ఎంతటి ఉన్నత నాయకులైనా పతనం కాక తప్పదు" అని స్పష్టం చేశారు.



ఇటీవల మహారాష్ట్రలో లొంగిపోయిన సీనియర్ మావోయిస్టు నేత, పొలిట్‌బ్యూరో సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ భూపతి చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో బండి సంజయ్ ఈ హెచ్చరిక చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. రూ.6 కోట్ల రివార్డు ఉన్న భూపతి, మరో 60 మంది కేడర్‌తో కలిసి అక్టోబర్ 15న మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఎదుట లొంగిపోయారు. తెలంగాణలోని కొందరు రాజకీయ నాయకుల రహస్య అండతో మావోయిస్టు పార్టీలోని ఒక వర్గం పనిచేస్తోందని భూపతి పోలీసులకు వెల్లడించినట్లు సమాచారం. అంతర్గత కలహాల వల్లే మావోయిస్టు పార్టీ విచ్ఛిన్నమవుతోందని, గిరిజనులు, పేదల కోసం పనిచేయాలన్న ప్రాథమిక సిద్ధాంతం నుంచి పార్టీ పక్కకు జరిగిందని కూడా ఆయన పేర్కొన్నారు. నక్సలిజం పతనమవుతోందని బండి సంజయ్ గతంలోనే వ్యాఖ్యానించారు. 2024 జనవరి నుంచి ఇప్పటివరకు 2,100 మంది మావోయిస్టులు లొంగిపోయారని, 1,785 మందిని అరెస్టు చేశామని, 477 మందిని మట్టుబెట్టామని ఆయన తెలిపారు. 2026 మార్చి 31 నాటికి దేశం నుంచి నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించడమే తమ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.



## నక్సలిజం నిర్మూలన-లో కేంద్రం ఘన విజ-యాన్ని సాధించింది

**మొదటిపేజీ తరువాయి**

ఉండడం ప్రత్యేకత అని చెప్పారు. "ఇంతకాలం నక్సలిజం ప్రభావిత ప్రాంతాలు అభివృద్ధికి దూరంగా ఉండగా, నేడు ఈ ప్రాంతాలు చీకటినుంచి వెలుగుకు అడుగులు వేస్తున్నాయి. దీన్ని సంతోషంగా చూస్తున్నాం" అని ఆయన చెప్పారు. దశాబ్దాల క్రితం దేశంలో 125 నక్సల్ ప్రభావిత జిల్లాలు ఉన్నప్పటికీ, నేటికి వాటిని 11 వరకు తగ్గించడంలో కేంద్రం విజయం సాధించిందని పేర్కొన్నారు. మిగిలిన 11 జిల్లాలు కూడా త్వరలో నక్సల్ రహితంగా మారుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

అంతేకాకుండా.. "అంబేద్కర్ గారి రాజ్యాంగం హింసకు చోటు ఇవ్వదు. అహింసా మార్గంలోనే ప్రజలు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తం చేయవచ్చు. రక్తపాతం ద్వారా ఏదీ సాధించలేమని మరోసారి స్పష్టమైంది" అన్నారు. నక్సలిజం ప్రభావిత ప్రాంతాల్లో ఇంతకాలం రోడ్లు, పాఠశాలలు, ఆసుపత్రుల నిర్మాణం సదలిపోలేదు. అయితే ఇప్పుడు, నక్సల్ రహిత జిల్లాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు, యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు.

# మల్లోజుల, ఆశన్నలు విప్లవద్రోహులుగా మారారు

**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్:**

దేశంలో మావోయిస్టుల లొంగుబాట్లకు సంబంధించి తాజాగా కీలక పరిణామం చోటు చేసుకుంది. మావోయిస్టు కేంద్ర కమిటీ అభయ్ పేరుతో నాలుగు పేజీల లేఖ విడుదల చేసింది. ఈ లేఖలో, ఇటీవల పోలీసులు ఎదుట లొంగిపోయిన మాలోజుల వేణుగోపాల్ (Mallojula Venugopal), ఆశన్నలు (Ashanna) వంటి నేతల వ్యవహారాన్ని ప్రత్యేకంగా గుర్తించి, వారిని "విప్లవ ద్రోహులు"గా పేర్కొంది.

**అల్లం తినడం వల్ల శరీరంలో జరిగే అద్భుత మార్పులు ఇవే !**

శత్రువుల ఎదుట లొంగిపోయి పార్టీ నష్టానికి కారణమైన నేతలకు తగిన శిక్ష ప్రజలే విధిస్తారని మావోయిస్టు కేంద్ర కమిటీ పేర్కొంది. లేఖలో, మల్లోజుల గత కాలపు తప్పులు, బలహీనతలను కూడా ప్రస్తావించారు. 2018లో పార్టీ తాత్కాలిక వెనుకంజ వేసింది.. 2020లో కేంద్ర కమిటీ సమావేశంలో మల్లోజుల తప్పుడు భావజాలం, ఆయుధాలను వదిలిపెట్టడంపై వితండవాదం బయటపడింది. ప్రస్తుతం లొంగిపోవడం పార్టీకి తాత్కాలిక నష్టం మాత్రమే అని కమిటీ పేర్కొంది. కమిటీ తన చర్చ లేకుండా మల్లోజుల లొంగిపోయిన విషయాన్ని నిర్దేశిస్తూ, "ప్రాణ భీతితో ఎవరైనా లొంగిపోవచ్చు, కానీ పార్టీకి నష్టం కలిగితే ప్రజలే బుద్ధి చెబుతారు" అని హెచ్చరించింది. ఈ లేఖా ప్రకటన దేశంలో మావోయిస్టు సంఘటనలపై మరోసారి దుమారం రేపుతోంది.



# అటవీ x రెవెన్యూ



**మొదటిపేజీ తరువాయి**

ఉన్నాయంటున్నారు. గతంలోనే సిద్ధం చేసిన లెక్కల ప్రకారం..ప్రదానంగా పదిన్నర లక్షల ఎకరాల పరిధిలో అటవీ, రెవెన్యూశాఖల మధ్య సరిహద్దు వివాదాలు నెలకొన్నట్టుగా తెలుస్తోంది. ఈ నేపథ్యంలో వీటిపై ప్రభుత్వ స్థాయిలో నిర్ణయం కోసం సంబంధిత శాఖలు ఎదురుచూస్తున్నాయి. గత ప్రభుత్వ హయాం నాటి గణాంకాలను బట్టి చూస్తే...

- మహబూబాబాద్ జిల్లాలో 3.44 లక్షల ఎకరాలుండగా, అందులో అత్యధికంగా 2.89 లక్షల ఎకరాలు వివాదాల్లో ఉన్నట్టు తెలిసింది.
- వరంగల్ రూరల్ జిల్లాలో 38 వేల ఎకరాలుండగా, వాటిలో 26వేల ఎకరాల్లో భూ వివాదాలున్నాయి.
- కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో మొత్తం 5.29 లక్షల ఎకరాలుండగా, వివాదాల్లో 1.86 లక్షల ఎకరాలు, ఆదిలాబాద్ జిల్లాలో 4.33 లక్షల ఎకరాలకుగాను 1.50 లక్షల ఎకరాల్లో వివాదాలు, వికారాబాద్ జిల్లాలో 1.08 లక్షల ఎకరాలకుగాను 42 వేల ఎకరాలు, నిర్మల్ జిల్లాలో 3.16 లక్షల ఎకరాలకుగాను 70 వేల ఎకరాల్లో, ఖమ్మం జిల్లాలో 1.42 లక్షల ఎకరాలుండగా వాటిలో 35 వేల ఎకరాల దాకా, నల్లగొండ జిల్లాలో 52 వేల ఎకరాలకుగాను 13 వేల ఎకరాలు భూ వివాదాల్లో ఉన్నట్టుగా తెలిసింది.
- అటవీశాఖకు చెందిన ఎలాంటి వివాదాలకు తావులేని భూమిగా గుర్తించిన 49.80 లక్షల ఎకరాలకు సంబంధించి ఇంటిగ్రేటెడ్ ల్యాండ్ రికార్డ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఐఎల్ఆర్ఎంఎస్-నోషనల్ ఖాతా మార్కింగ్)లో మెజారిటీ భూములు రికార్డుకాగా, కొంతమేర నోషనల్ ఖాతా మార్కింగ్ చేపట్టాల్సి ఉంది.

**పక్కాగా స్థిరీకరణకు సర్కార్ దృష్టి**

రెండేళ్ల కాలంలో పోడు సమస్యతోపాటు, వివాదాలున్న అటవీ భూముల సమస్యను కూడా పరిష్కరించే దిశగా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టలేదనే విమర్శలొస్తున్నాయి. ఈ నేపథ్యంలో అటవీ భూమిని, రెవెన్యూ రికార్డులతో సరిచూసుకొని ఇకపై పక్కాగా స్థిరీకరించుకోవాలని, భవిష్యత్‌లో ఎలాంటి ఆక్రమణలకు తావు ఇవ్వకూడదని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నట్టుగా తెలుస్తోంది. దానికి తగ్గట్టుగానే పోలీస్, రెవెన్యూ శాఖల సమన్వయంతో అటవీ అధికారులు పనిచేసేలా చర్యలు చేపట్టాలని యోచిస్తున్నట్టుగా తెలిసింది. అటవీ భూముల సరిహద్దులు లెక్క తేల్చి, సరిహద్దుల గుర్తింపు, కంచె లేదా కందకాల ఏర్పాటు ద్వారా భవిష్యత్ ఆక్రమణలు అడ్డుకోవచ్చునని అటవీ అధికారులు సూచిస్తున్నారు. రెవెన్యూ శాఖ అదీనంలోని రిజర్వ్ ఫారెస్ట్ భూములపై తాజాగా అన్ని జిల్లా స్థాయిల్లో ఇటీవల సర్వే ప్రారంభమైంది. అయినా, ఇంకా పూర్తి స్పష్టత రాకపోవడంతో సమస్య పరిష్కారం కావడం లేదు. రెండు శాఖల ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి పెడితేనే ఇది పరిష్కారమయ్యే అవకాశాలున్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**లెక్కల రికార్డులేవి?**

- అటవీ, రెవెన్యూ రికార్డుల్లో ఆయా శాఖలకు సంబంధించి ఎంత భూములున్నాయన్న దానిపైనా ఇంకా పూర్తి స్పష్టత లభించలేదని అధికార వర్గాల సమాచారం. కొన్నేళ్లుగా ఈ భూముల పంచాయితీకి తెరదించాలని తాము చూస్తున్నా, రెవెన్యూశాఖ పెద్దగా స్పందించడం లేదని అటవీశాఖ అధికారులు మండిపడుతున్నారు. ఇదిలా ఉంటే ఏ శాఖకు ఆ శాఖ వేర్వేరుగా రికార్డులను నిర్వహించడంతోపాటు, వాటి నమోదు కూడా సరిగా చేయకపోవడం వల్ల సమస్యలు తలెత్తుతున్నాయని రెవెన్యూ శాఖ అధికారులు చెబుతున్నారు.

పూర్తిస్థాయిలో అటవీ భూముల సర్వే చేయకపోవడం, రెండు శాఖలు ఆయా జిల్లాల్లో తమ భూమి అంటే తమ భూమి అని రికార్డులకు ఎక్కించడం వల్ల ఎదురైన వివాదాల పరిష్కారానికి సామరస్యంగా చర్యలు చేపట్టాలనే అభిప్రాయంతో వారున్నారు.

# బీసీల రిజర్వేషన్స్ అమలు కాకపోవడానికి బిజెపినే కారణం

- **పాలమాకుల జంగయ్య, విచ్చేసినటువంటి సిపిఐ జిల్లా కార్యదర్శి**

**జర్నలిస్ట్ డైరీ, రంగారెడ్డి జిల్లా బ్యూరో (అక్టోబర్ 19 ) :**



బీసీల 42 శాతంరిజర్వేషన్స్ అమలు కాకపోవడానికి బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వమే కారణమని పాలమాకుల జంగయ్య విమర్శించారు. ఈ సందర్భంగా ఈ జిల్లేడు చౌదరిగుడా సిపిఐ విస్తృత కౌన్సిల్ సమావేశం తూంపల్లి చౌరస్తా లోని సిపిఐ మండల ఆఫీసులో మండల కౌన్సిల్ సమావేశం మండల కార్యదర్శి జిల్లెల్ల వెంకటేష్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి సిపిఐ జిల్లా కార్యదర్శి జాతీయ కౌన్సిల్ సభ్యులు పాలమాకుల జంగయ్య గారు మాట్లాడుతూ... బీసీలను మోసం చేస్తున్నది హక్కులను కాలరాస్తున్నది బిజెపి ప్రభుత్వమేనని ఆయన మండిపడ్డారు నాడు వీపీ సింగ్ ప్రధానమంత్రి గా ఉన్నప్పుడు మండల కమిషన్ ఏర్పాటు చేస్తే దాన్ని వ్యతిరేకంగా ఎల్ కే అద్వానీ దేశవ్యాప్తంగా ప్రచార యాత్ర చేపట్టి దాని అమలు కాకుండా నిలుపుదల చేయించాడని నేడు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల కోసం 42% రిజర్వేషన్స్ అమలు చేయాలని అసెంబ్లీలో బిల్లు పెట్టి గవర్నర్ ఆమోదం కోసం పంపితే గవర్నర్ గారు రాష్ట్రపతి ఆమోదానికి పంపితే రాష్ట్రపతి ఆమోదించకపోగా కేంద్రం నరేంద్ర మోడీ ప్రభుత్వం అమలు కాకుండా నిలుపుదల చేసిందని ఇది జగమెరిగిన సత్యం అని ఆయన తెలియజేశారు ఇది మేధావులకు రాజకీయ పార్టీలకు అన్నిటికీ కూడా అర్థమైంది గాని క్షేత్రస్థాయిలో ప్రజానీకానికి అర్థం కాని పరిస్థితి అన్నారు ఈ యొక్క విషయంలోనే కాదు ఓబీసీ అభివృద్ధి విషయాలలో చాలా మేరకు బిజెపి ప్రభుత్వం ఇలాంటి వైఖరి ప్రదర్శిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు పేరుకే బీసీ ప్రధానమంత్రి అని కానీ ఆయన పరిపాలన అంతా ఆర్ఎస్ ఎస్ కనుసనలోసాగుతుందని ఆయన తెలియజేశారు రాష్ట్ర ప్రభుత్వం కూడా 9వ షెడ్యూల్ చేర్చి జీవో విడుదల చేసి అమలు పరచాలని చూసిన బీసీలకు అది ఆశగానే మారిందని అందుకోసమే నిన్న రాష్ట్ర బంద్ బీసీ సంఘాలు పిలుపునిచ్చాయని దానికి సిపిఐ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించి ప్రత్యక్షంగా కూడా పాల్గొన్న పరిస్థితులు ఉన్నాయని ఆయన తెలిపారు భవిష్యత్తులో బిజెపి ఆలంబిస్తున్న విధానాలపై క్షేత్రస్థాయిలో ప్రజలకు అర్థమయ్యే విధంగా పార్టీ శ్రేణులు తెలియజేయాలని ఆయన కార్యకర్తలకు హితబోధ చేశారు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిందని అందులో కొన్ని మాత్రమే అమలు అవుతున్నాయని మిగతావి అమలు కావడం కోసం పార్టీ పరంగా పోరాటాలు నిర్వహించాలని ఆయన కార్యకర్తలు పిలుపునిచ్చారు సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు బుద్ధుల జంగయ్య మాట్లాడుతూ... ఐకాంట్రాక్టు బేసిక్ లో పనిచేస్తున్న కార్మికులకు ఎవరికి కూడా వేతనాలు రావడం లేదని పండుగల పూట పస్తులు పెడుతుంది కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ కార్మికులకు మూడు నెలలుగా వేతనాలు రావడం లేదు రిటైర్మెంట్ అయినా టీచర్లకు ఆయాలకు బెనిఫిట్స్ లేవు ఇక ఆశ వర్కర్ల పరిస్థితి అలాగే ఉంది ఏ రంగ కార్మికులను చూసుకున్న ఆగమ్య గోచరంగా ఉన్న పరిస్థి ఎమ్మెల్యేల జీతాల హోపి అయినా పర్వాలేదు వెంటనే కాంటాక్ట్ బేసిక్ లో పనిచేస్తున్న కార్మికులకు అందరికీ వేతనాలు ఇవ్వాలని ఆయన రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈనెల 23న గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాల కోసం ఎంపీడీవో ఆఫీస్ దగ్గర ధర్నా నిర్వహించబోతున్నామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బుద్ధుల జంగయ్య కొందుర్గు మండల కార్యదర్శి భాగళ నరసింహ జిల్లేడు చౌదరిగుడా మండల సహాయ కార్యదర్శులు కాళ్ల పురం బాలరాజ్ ఎండి షబ్బీర్ మండల కార్యవర్గ సభ్యులు వీరేశం గోపాల్ అనిత అనంత ఎం కృష్ణ మండల కౌన్సిల్ సభ్యులు పద్మ రమేష్ సి యాదయ్య రత్నయ్య జనసేన దల్ నాయకులు జి యాదయ్య జంగయ్య పాల్గొన్నారు.

# నిర్మాణదారులు సమస్యలను పరిష్కరించాలి

- **ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరిన పీఏసీ చైర్మన్ గాంధీ**

**జర్నలిస్ట్ డైరీ, రంగారెడ్డి జిల్లా బ్యూరో (అక్టోబర్ 19) :**



గత కొన్ని సంవత్సరాలుగా ధరణి నుండి నేటి వరకు నాల కన్వర్షన్ సమస్యలతో సతమవుతున్న HMDA పరిధిలోని స్థల యాజమానులు , నిర్మాణదారులు సమస్యలను పరిష్కరించాలని ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి ని కోరిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ. గత కొన్నిసంవత్సరాలుగా ధరణి నుండి నేటి వరకు నాల కన్వర్షన్ సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు అని, అప్పట్లో ధరణి లో ఎంట్రీ లేకపోవడం సమస్య ఏర్పడినది అని మరియు నేటి వరకు సమస్య పరిష్కారం కాలేదు అని HMDA పరిధిలోని 15 % ఏరియా ను తాకట్టు పెట్టుకొని నిర్మణాలకు బిల్డింగ్ పర్మిషన్ ఇచ్చి నిర్మణాలు పూర్తి అయిన సంవత్సర కాలమైన నాల సమస్య తో ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ రాక ఇబ్బందులు పడుతున్న రెసిడెంట్స్ మరియు నిర్మాణదారులు. అదేవిధంగా నాల సమస్య తో HMDA పరిధిలో స్థల యజమానులు నిర్మాణాలు చేసుకుందాం అనుకుంటే బిల్డింగ్ పర్మిషన్ నాల సమస్య తో ఆగిపోయి ఇబ్బందులు పడచున్నారు. అని HMDA పరిధిలోని నిర్మాణాలు పూర్తయి ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ నాల సంబంధించిన చార్జీలు తీసుకొని ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ ఇవ్వాలని,పంచాయితీ లే ఔట్ లో ఉన్న చిన్న చిన్న సమస్యలను, గజాలలో మిగిలిన భూమిలో భూమిని నాల కన్వర్షన్ కు సంబంధించిన విషయాలను పరిష్కరించాలని, పంచాయితీ లే ఔట్ లో ఎక్కువ మధ్యతరగతి ప్రజలు కొనడం జరిగినది అని, NOC లేక బ్యాంక్ లు లోన్ లు ఇవ్వడం లేదు అని మధ్యతరగతి ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు అని, సమస్య ను త్వరితగతిన పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్ద మనస్సు తో ప్రత్యేక దృష్టి పెట్టి త్వరలో సమస్య పరిష్కారం అయ్యేలా కృషి చేయాలని తెలియచేసారు. నాల కన్వర్షన్ సమస్యను పరిష్కరిస్తే ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుంది అని, NOC లేక బిల్డర్లు , వినియోగదారుల చాలా ఇబ్బందులు పడుతున్నారు అని ,వారి ఇబ్బందులను పరిగణలోకి తీసుకుని ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి పెద్ద మనస్సు తో నాల కన్వర్షన్ సమస్యను పరిష్కరించాలని తెలియచేసారు.

# స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి

- **మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**

**జర్నలిస్ట్ డైరీ, రంగారెడ్డి జిల్లా బ్యూరో (అక్టోబర్ 19) :**

స్వయం ఉపాధితోనే ఆర్థికాభివృద్ధి అని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ గారు అన్నారు. షాద్ నగర్ పట్టణం జడ్చర్ల రోడ్డులో నూతనంగా ఏర్పాటుచేసిన న్యూ ఫుట్ వేర్ మరియు టీ పార్క్ ప్రారంభించి, యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ కస్టమర్లకు నాణ్యమైన సేవలు అందించాలని, వ్యాపారంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాలలో మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు నటరాజ్, సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు వెంకట్రాంరెడ్డి, ఈశ్వర్ రాజు, నాయకులు జూపల్లి శంకర్, పిల్లి శేఖర్, సుధీర్, రవీందర్ నాయక్, భువనేశ్వర్ రెడ్డి, గుండు అశోక్, వెంకటేష్ గుప్తా, శీలం శ్రీకాంత్, సంజు నాయక్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.





# టీ పార్క్,మరియు న్యూ ఫుట్వేర్ ప్రారంభోత్సవం

- **ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**

**జర్నలిస్ట్ డైరీ, రంగారెడ్డి జిల్లా బ్యూరో (అక్టోబర్ 19) :**

షాద్ నగర్ పట్టణంలోని మహబూబ్ నగర్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన టీ పార్క్ మరియు న్యూఫుట్ వేర్ షాప్ ప్రారంభోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.ఈ సందర్భంగా టీపార్క్ సింగారం ప్రశాంత్ మరియు న్యూ ఫుట్ వెయిర్ షాప్ మొయినుద్దీన్ లకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వ్యాపారంలో రాణించి ఆర్థికంగాఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజి కౌన్సిలర్లు ఈశ్వర్ రాజు,బీ ఎస్ సుధీర్ మరియు నాయకులు దినేష్ సాగర్, పోలే రాజు,సాయి ప్రసాద్ రెడ్డి,కాట సుధీర్,అరుణ్,మల్లేష్, సుమన్,సాయి, మధు తదితరులు పాల్గొన్నారు.

# విద్యపై రాజీ లేదు

- **అంతర్జాతీయ ప్రమాణాలతో..నాణ్యమైన విద్యను అందించడమే మా లక్ష్యం : భట్టి విక్రమార్క**

**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్:**

మధిర నియోజకవర్గం బోనకల్లు మండలం లక్ష్మీపురం గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు, గుత్తేదారులతో సమీక్ష నిర్వహించి, నిర్మాణంలో ఎటువంటి రాజీ పడకూడదని స్పష్టం చేశారు. ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణం రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ అని, అంతర్జాతీయ ప్రమాణాలతో నాణ్యమైన విద్య అందించే విధంగా అన్ని వసతులు ఏర్పాటు చేయాలని సూచించారు. పాఠశాల చుట్టుపక్కల రహదారుల నిర్మాణంపై కూడా అధికారులతో చర్చించి, సులభ రవాణా సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. భట్టి విక్రమార్క నిర్మాణ స్థలంలో పునాదులను స్వయంగా పరిశీలించి, కన్‌స్ట్రక్షన్ ప్లాన్ ని పరిశీలించారు. పనుల నాణ్యత, ఉపయోగిస్తున్న మెటీరియల్‌పై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని చెప్పారు. పనుల్లో వేగం పెంచి, అవసరమైన కూలీలను తక్షణమే ఏర్పాటు చేసుకోవాలని గుత్తేదారులను ఆదేశించారు. విద్య అనేది భవిష్యత్తు తరాలకు అందించే గొప్ప ఆస్తి అని పేర్కొన్న భట్టి విక్రమార్క, తెలంగాణ బిడ్డలకు ప్రపంచస్థాయి విద్య అందించాలనే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని చెప్పారు. “విద్య విషయంలో ప్రజా ప్రభుత్వం ఎక్కడా రాజీ పడదు” అని స్పష్టంగా తెలిపారు.




# ఈ అవార్డు వస్తుందని నేను ఎప్పుడూ అనుకోలేదు!

- **సల్మాన్ ఖుర్షీద్‌కు రాజీవ్ గాంధీ సద్భావన అవార్డు**
- **చార్మినార్ వద్ద రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర**
- **దేశంలో చూడకూడనివి ఎన్నో చూస్తున్నాము**

కాంగ్రెస్ నేత, మాజీ కేంద్ర మంత్రి సల్మాన్ ఖుర్షీద్‌కు రాజీవ్ గాంధీ సద్భావన అవార్డును తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రధానం చేశారు. ఈరోజు చార్మినార్ వద్ద జరిగిన రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర సంస్మరణ కార్యక్రమంలో ఖుర్షీద్‌కు సీఎం అవార్డును అందించారు. అవార్డు అందుకున్న అనంతరం సల్మాన్ ఖుర్షీద్ మాట్లాడుతూ.. ఈ అవార్డు తనకు వస్తుందని ఎప్పుడూ అనుకోలేదని చెప్పారు. ఈ అవార్డు తనకు ఎంతో ప్రత్యేకం అని, తన జీవితంలో దీనికి మించిన అవార్డు మరొక్కటి లేదని పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ దేశాన్ని ఒక్కటిగా చేయడానికి ఈ యాత్ర చేశారని, ఇప్పుడు రాహుల్ గాంధీ సైతం ఇదే బాటలో నడుస్తున్నారని ఖుర్షీద్ చెప్పుకొచ్చారు.

‘రాహుల్ గాంధీ ఆలోచనలు, ఆశయాలు ఆ భగవంతుడు నెరవేర్చాలని కోరుకుంటున్నాను. ఈ రోజు దేశంలో మనం చూడకూడనివి ఎన్నో చూస్తున్నాము. ఒక హిందూ రైతు పంట పండిస్తాడు. అలాగే ఒక ముస్లిం రైతు కూడా పంట పండిస్తాడు. కానీ పంట పండించిన తర్వాత అది ఎవరి వరకు చేరుతుందో ఎవరికీ తెలియదు. హిందూ పండించిన పంట ముస్లిం తినొచ్చు..ముస్లిం పండించిన పంట హిందూ తినొచ్చు. అది రక్తంగా మారుతుంది.ఒకరిది o +, b+, b ఇలా ఏదైనా గ్రూప్ బ్లడ్ ఉండొచ్చు.కానీ H హిందూ.. M ముస్లిం బ్లడ్ అని తెలియదు కదా. కానీ ఈ రోజు సమాజంలో మనం ఎలాంటి సంఘటలు చూస్తున్నాము, వింటున్నాము. ఈ అవార్డు నాకు ఇచ్చినందుకు అందరికి కృతజ్ఞతలు’ అని సల్మాన్ ఖుర్షీద్ చెప్పుకొచ్చారు.



# ఘనంగా పరిగిలో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు

**జర్నలిస్ట్ డైరీ పరిగి, అక్టోబర్ 19:**



రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (RSS) పరిగిలో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయంత్రం 4:00 గంటల నుండి 5:00 గంటల వరకు “పద సంచలన్” (Path Sanchalan) నిర్వహించగా, అనంతరం జరిగిన కార్యక్రమంలో ప్రముఖులు, స్వయంసేవకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య వక్తగా క్షేత్ర సామాజిక సమరసత ప్రముక్ అప్పల ప్రసాద్ జీ, ఖండ సంఘచాలక్ బ్రహ్మయ్య గారు హాజరయ్యారు. ఈ వేడుకల్లో సుమారు 600 మంది స్వయంసేవకులు, 100 మంది మహిళలు, 300 మంది స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ప్రసంగించినప్పల ప్రసాద్ జీ మాట్లాడుతూ — నేటి ప్రపంచం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించేందుకు సంఘం “పంచ పరివర్తన” అనే అయిదు అంశాల మార్పు కార్యక్రమాన్ని ముందుకు తెచ్చిందని తెలిపారు. వాటిలో కుటుంబ ప్రబోధన్, పర్యావరణ పరిరక్షణ, పౌర విధులు, స్వదేశీయత, మరియు సమాజ మార్పు ప్రధాన అంశాలని వివరించారు.

గత 100 సంవత్సరాలుగా సంఘం సమాజ అభ్యున్నతికి, స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొనడం నుండి విపత్తు పరిస్థితుల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించడం వరకు నిరంతరం కృషి చేస్తోందని ఆయన తెలిపారు. సంఘం ఎల్లప్పుడూ దేశ సేవా దృక్పథంతో సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తోందని అన్నారు.



# ఎర్రోళ్ల శ్రీనివాస్ తండ్రి దశదినకర్మ కార్యక్రమం

- **ఎర్రోళ్ల విజ్జయ్య చిత్ర పటానికి నివాళులు అర్పించిన మాజీ మంత్రి హరీష్ రావు**
- **ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**
- **రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర**

**జర్నలిస్ట్ డైరీ, రంగారెడ్డి జిల్లా బ్యూరో (అక్టోబర్ 19) :**

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ తండ్రి ఎర్రోళ్ల విజ్జయ్య గారు ఇటీవల మృతిచెందిన కారణంగా వారి నివాసమైన చిన్నకోడూరు మండలం గంగాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన దశదినకర్మ కార్యక్రమానికి హాజరై విజ్జయ్య గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు మాజీ మంత్రి సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు మరియు ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర,ఈ సందర్భంగా ఎర్రోళ్ల శ్రీనివాస్ కు వారి తండ్రి గారి అకాల మరణం పట్ల సంతాపం తెలియజేసి మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో షాద్నగర్ యువనాయకులు దినేష్ సాగర్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ అడిషనల్ క్రైమ్స్ సిపి బాధ్యతలు చేపట్టిన ఎం. శ్రీనివాస్

**జర్నలిస్ట్ డైరీ, రంగారెడ్డి జిల్లా బ్యూరో (అక్టోబర్ 19 ) :**



ఇటీవలే రామగుండము సిపి కమిషనర్ ఆఫ్ పోలీస్ గా ట్రాన్స్ఫర్ అయి నూతనంగా హైదరాబాద్ అడిషనల్ క్రైమ్స్ సిపిగా బాధ్యతలు చేపట్టిన ఎం. శ్రీనివాస్ నూ కమిషనరేట్ ఆఫీసులో మర్యాద పూర్వకంగా కలుసుకున్న మాజీ మున్సిపల్ కో అప్షన్ సభ్యులు ఒగ్గు కిషోర్ అలాగే దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

# సబ్బండ వర్గాలకు మేలు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ గారు

- **బీఆర్ఎస్ సీనియర్ నేత వై. రవీందర్ యాదవ్**
- **జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటేద్దాం**
- **రహమత్ నగర్ డివిజన్ లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ విస్తృత ప్రచారం**

**జర్నలిస్ట్ డైరీ, రంగారెడ్డి జిల్లా బ్యూరో (అక్టోబర్ 19 ) :**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా, ఈరోజు రహమత్ నగర్ డివిజన్‌లోని సెయింట్ పీటర్స్ చర్చ్ లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునిత గోపీనాథ్ గారి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని నిర్వహించిన ప్రచారంలో ఎమ్మెల్యే మాణిక్ రావు, ఎమ్మెల్సీ రవీందర్ రావు గార్లతో కలిసి పాల్గొన్న షాద్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వై. రవీందర్ యాదవ్ గారు... అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని నమ్మి మోసపోవద్దని, గడిచిన 22 నెలల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం చిన్నాభిన్నం అయ్యిందని అన్నారు. సబ్బండ వర్గాలకు మెయిల్ చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ గారిని గుర్తు చేశారు. ఈ ఉప ఎన్నికల్లో కారు గుర్తు మీద ఓటు వేసి మాగంటి సునీత గారిని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# గత రెండు దశాబ్దాలుగా వైజాగులో ఎన్నో మార్పులు




గత రెండు దశాబ్దాలుగా విశాఖలో అండర్ గ్రౌండ్ సూవరేజ్ వ్యవస్థలు చాలా ప్రాంతాల్లో ఏర్పాటయ్యాయి.చాలా మురికి కాలువలను కాంక్రీట్ స్టోరమ్ వాటర్ డ్రెయిన్ లుగా మార్చారు.చాలా చోట్ల సూయేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ లు నిర్మించారు. ట్రీటెడ్ సూయేజ్ వాటర్ ను సముద్రంలో ఒక కిలోమీటరు అవతల కలుపుతున్నారు. కాకపోతే అనేక సందర్భాల్లో సూవరేజ్ ఫ్లో ఎక్కువైనప్పుడు శుద్ధి చేయని సూయేజ్ సముద్రంలో కలవటం జరుగుతోంది. కొన్ని లోకల్ మరికి కాలువల నుండి మరికి నీరు డైరెక్ట్ గా బీచ్ లో కలుస్తోంది. NTPC లో ESP లను అవసరమైనప్పుడు మారుస్తున్నట్టు తెలుస్తోంది కనుక పర్వాలేదు. అక్కడి Flyash ఎప్పటికప్పుడు సిమెంట్ కంపెనీలకు, FalG ఇటుకల తయారీ యూనిట్ లకు తరలి వెళ్తోంది. అయితే పాండ్ యాష్ మాత్రం పేరుకు పోతోందని సమాచారం.

ముప్పై ఏళ్ళ క్రితం జింక్ మరియు కోరమాండల్ ఫ్యాక్టరీ ప్రాంతాల్లోని పొల్యూషన్ కు మిడతలు కూడా కుప్పలుగా రాలిపోయేవి. కాని ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ఈ కంపెనీలు పొల్యూషన్ కంట్రోల్ కు బాగానే ఖర్చు చేసినట్టు చెబుతున్నారు.

ఇక విశాఖ విశిష్టతకు మార్కుగా నిలిచిన డాల్ఫిన్ కొండను నేవీ పూర్తిగా ఆక్రమించుకుని (అఫీషియల్ గానే లెండి) వందలాది నివాసిత భవనాలు నిర్మించుని అక్కడో కాంక్రీట్ జంగిల్ ను సృష్టించింది. ఇది మాత్రం సరైనదీ,సమంజసమైనదీ కానే కాదు.

అదాని గంగవరం పోర్టు ఆ పోర్టును కాలుష్య రహితంగా చూసుకుంటోంది. కాకపోతే వారి ఆధీనంలో ఉన్న కొండలు ధ్వంసం కాకుండా చూడాలి.

ఆంధ్రా పెట్రో కెమికల్స్, HPCL కు సంబంధించిన ATP లలో గ్రీన్ కవరేజీ బాగా పెరగాలి.

మేహాద్రిగడ్డ సముద్రంలో కలిసే పేరలల్ బ్రిడ్జి ఎగువ ప్రాంతంలో విపరీతంగా ఉండే వీడ్ ను ఎప్పటికప్పుడు తొలగించాలి.

రైన్ కేల్సనింగ్, ఎస్సార్ పెల్లటైజేషన్ ప్లాంట్ లు నగరానికి మరీ దగ్గరగా ఉన్నాయి. మరి వాటి వల్ల పొల్యూషన్ తీవ్రత ఎలా ఉందో తెలియదు. ఐతే ఇదే ప్రాంతంలో విశాఖ పోర్టు అథారిటీ మాత్రం గత దశాబ్ద కాలంలో కాలుష్య నియంత్రణకు గట్టిగానే ఖర్చు పెట్టింది. గతంలో కంటే ఇప్పుడు పరిస్థితి బాగా మెరుగయింది.

ఇక కలకత్తాచెన్నై మార్గంలో వెళ్ళాల్సిన వాహనాలు విశాఖ రాకుండానే ఆనందపురం నుండి అనకాపల్లి వరుకు హైవేను నిర్మించడంతో విశాఖ వచ్చే వాహనాలు తగ్గాయి. దానితోపాటు నగరంలో డీజిల్ పెట్రోల్ వాహనాల స్థానంలో ఎలక్ట్రిక్ వాహనాల శాతం కూడా క్రమేపీ పెరుగుతుండటంతో ఆటోమొబైల్ పొల్యూషన్ కూడా తగ్గే అవకాశం ఏర్పడుతోంది.

విశాఖలోని కాపులుప్పాడ డంపింగ్ యార్డ్ లో చెత్త నుండి విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్ నెలకొల్పటంతో అక్కడ పొల్యూషన్ కాస్త కంట్రోల్ లోనికి వచ్చింది.ప్రతి రోజు నగర వ్యాప్తంగా సేకరించిన 1,200 టన్నుల చెత్త ఇక్కడకు చేరుతుంది. ఇక్కడే హాస్పిటల్స్ నుండి సేకరించిన మెడికల్ వేస్ట్ ను ప్రాసెస్ చేసేందుకు ప్రత్యేక ఇన్స్ నరేషన్ ప్లాంట్ కూడా పనిచేస్తోంది.

పాత విశాఖ జిల్లాలో ఉన్న 4,412 చదరపు కిలోమీటర్ల ఫారెస్ట్ కవరేజ్ లో గత దశాబ్ద కాలంలో 61 చదరపు కిలోమీటర్ల ఫారెస్ట్ తగ్గింది. దీన్ని బట్టి ప్రభుత్వం కాన్షియస్ గానే అడవుల ఉనికిని మానిటర్ చేస్తోందని అర్థం చేసుకోవచ్చు. అయితే ఆ తరుగుదల కూడా లేకుండా విశాఖలో మరింతగా గ్రీన్ కవరేజ్ పెంచుకునే ప్రయత్నం జరగాలి.

ఫైనల్ గా ఈ రోజు అంటే 19102025 న మధ్యాహ్నం 12.17 గంటలకు విశాఖపట్నంలో పొల్యూషన్ లెవెల్స్ ఎలా ఉన్నాయో ఈ క్రింది పిక్ లో చూడొచ్చు. అయితే నగరంలో అన్నిచోట్ల ఒకే విధంగా ఉండదు.

**డా|| కె. శ్రీనివాస్ శర్మ**
**X ఖాతా నుంచి**

# బిహార్ ఓటర్ల జాబితాలో ముస్లిం ఓటర్ల తొలగింపు సహేతుకమా!?



బిహార్‌లో ఓటర్ల జాబితా సవరణ జరిగింది. దీన్ని స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) అంటారు. ఈ ప్రక్రియలో 6 లక్షల ముస్లిం ఓటర్లు తొలగించబడ్డారా? ఎన్నికల సంఘం (ఈసీఐ) ప్రక్రియ సరైనదేనా? ఎలాంటి లోపాలు లేవా? ఈ విషయాలపై చర్చ జరుగుతోంది.

బిహార్‌లో ఎస్ఐఆర్ 22 సంవత్సరాల తర్వాత జరిగింది. ముందు ఓటర్ల సంఖ్య 7.89 కోట్లు. ఆగస్టు 1న డ్రాఫ్ట్ జాబితాలో 7.24 కోట్లు. 65 లక్షల మంది తొలగించబడ్డారు. కారణాలు: మరణం, శాశ్వత మార్పు, డూప్లికేట్ ఎంట్రీలు.

పిటిషనర్లు ఆరోపణలు చేశారు. ముస్లిం ఓటర్లు అధికంగా తొలగించబడ్డారు అని. 65 లక్షలలో 25 శాతం ముస్లింలు. చివరి తొలగింపులో 3.66 లక్షలలో 34 శాతం ముస్లింలు. సాఫ్ట్‌వేర్ ద్వారా పేర్ల ఆధారంగా అంచనా వేశారు.

ఈసీఐ ఆరోపణలను తోసిపుచ్చింది. ఓటర్ల జాబితాలో మతం రికార్డు లేదు. సాఫ్ట్‌వేర్ అనవసరమైనది. ఆరోపణలు కమ్యూనల్‌గా ఉన్నాయి. ప్రక్రియ ఖచ్చితమైనది. 90 వేలకు పైగా బూత్ లెవల్ ఆఫీసర్లు పనిచేశారు. ఇంటింటా తనిఖీ చేశారు. రెండు సార్లు సందర్శించారు.

రాజకీయ పార్టీలు బూత్ లెవల్ ఏజెంట్లను నియమించాయి. కానీ ఇతర సహాయం చేయలేదు. డ్రాఫ్ట్ జాబితాపై 25 క్లెయిమ్‌లు, 119 అభ్యంతరాలు వచ్చాయి. వ్యక్తుల నుంచి 36,475 ఇన్‌క్లూజన్ క్లెయిమ్‌లు, 2.17 లక్షల ఎక్స్‌క్లూజన్ క్లెయిమ్‌లు.

సెప్టెంబర్ 30న ఫైనల్ జాబితా ప్రచురణ. 7.42 కోట్ల ఓటర్లు. డ్రాఫ్ట్ నుంచి 21.53 లక్షలు జోడించారు. 3.66 లక్షలు తొలగించారు. మొత్తం నెట్ పెరుగుదల 17.87 లక్షలు.

పిటిషనర్లు ఎడీఆర్, యోగేంద్ర యాదవ్. సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. 81 లక్షల ఓటర్లు తప్పిపోయారు అని. 2019 పాపులేషన్ ప్రొజెక్షన్ ఆధారంగా చెప్పారు. ఈసీఐ తిరస్కరించింది. ప్రొజెక్షన్‌లు ఊహలే. ఖచ్చితమైనవి కావు.

సుప్రీం కోర్టు విచారణ జరుగుతోంది. జస్టిస్ సూర్య కాంత్, జోయమాల్య బాగ్చి బెంచ్. ఈసీఐ తొలగించిన, జోడించిన పేర్లు ప్రచురించాలని ఆదేశించింది. ఈసీఐ ప్రక్రియలో ఉంది అని చెప్పింది. కేసు ముగియలేదు.

ఈసీఐ ప్రక్రియ సరైనదే అని చెబుతోంది. లోపాలు లేవు అని. కానీ ఆరోపణలు కొనసాగుతున్నాయి. ముస్లిం ఓటర్లపై ప్రభావం ఉందా? ఇది చర్చనీయాంశం. పారదర్శకత అవసరం. ఓటర్ల హక్కులు కాపాడాలి.

ఈ వివాదం బిహార్ ఎన్నికలపై ప్రభావం చూపవచ్చు. ఇతర రాష్ట్రాలకు విస్తరించవచ్చు. సుప్రీం కోర్టు నిర్ణయం కీలకం. ప్రజలు జాగ్రత్తగా ఉండాలి. ఓటు హక్కు వినియోగించాలి.

**డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్.**
**9849328496.**

# అయోధ్యలో 26 లక్షల దీపాలు.. రెండు గిన్నీస్ రికార్డులు



రామనగరిలో వెలుగుల వేడుక సంబరాలు అంబరాన్ని అంటాయి. అయోధ్య దీపోత్సవానికి ఏకంగా రెండు గిన్నీస్ రికార్డులు సొంతం అయ్యాయి. అయోధ్య నగరంలో 9వ దీపోత్సవంలో భాగంగా ఈ ఏడాది 26 లక్షలకుపైగా దీపాలను వెలిగించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా సరయూ నదీ తీరం వెంబడి లక్షలాది దీపాలను వెలిగించారు.

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు..**
నదీ తీరంలోని ఘాట్‌లు పెద్దఎత్తున భక్తులతో కిటకిటలాడుతున్నాయి. రామ్‌లీలా వంటి సాంస్కృతిక ప్రదర్శనలు, లేజర్ షో ఆకట్టుకున్నాయి. ఉత్తర్‌ప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ అయోధ్య రామమందిరంలో పూజలు నిర్వహించి, రామ్ కీ పైడీ ఘాట్‌లో హారతి ఇచ్చారు. అనంతరం ఆయన రాముడు, సీత, లక్ష్మణుడు, హనుమంతుడు వేషధారణలోని కళాకారులు ఆశీనులైన రథాన్ని లాగారు. ఈ సందర్భంగా ఆయన దీపాన్ని వెలిగించి.. వేడుకలను ప్రారంభించారు. దీపోత్సవం నేపథ్యంలో అయోధ్యలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.
తాజాగా అయోధ్య నగరంలో నిర్వహించిన దీపోత్సవం కార్యక్రమాన్ని 2017లో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రారంభించారు. ఇప్పుడు జరిగింది దీపోత్సవ్ తొమ్మిదవ ఎడిషన్. మొదటి ఎడిషన్‌లో 1.71 లక్షల దీపాలు వెలిగించగా, ఈసారి ఆ సంఖ్య 2.6 మిలియన్లు దాటింది. రామ్ కీ పైడితో సహా సరయు నది వెంబడి ఉన్న 56 ఘాట్‌లన్నీ దివ్యల వెలుగులు సంతరించుకున్నాయి. ఇన్ని దీపాలు ఒక దగ్గర కనిపించడంతో నక్షత్రాలు ఆకాశం నుంచి భూమికి దిగివచ్చినట్లుగా చూపరులను ఆకట్టుకుంది.
అయోధ్య దీపోత్సవంలో రెండు ప్రపంచ రికార్డులు నమోదయ్యాయి. మొదటిది 26,70,215 దీపాలను వెలిగించడం, రెండవది 2128 మంది పూజారులు సరయు తల్లికి ఏకకాలంలో మహా ఆరతి నిర్వహించడం. గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సర్టిఫికేట్‌ను ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అందుకున్నారు.

# క్యాన్సర్, డయాబెటిస్ రోగులకు శుభవార్త!

- **మొట్టమొదటి స్వదేశీ యాంటీబయాటిక్‌ను అభివృద్ధి చేసిన భారత్**
- **క్యాన్సర్, డయాబెటిస్ రోగులకు శుభవార్త**




భారత్ కీలక పురోగతిని సాధించింది. దేశం తన మొట్టమొదటి స్వదేశీ యాంటీబయాటిక్, నాఫిథ్రోమైసిన్‌ను అభివృద్ధి చేసింది. ఇది ప్రాణాంతక శ్వాసకోశ ఇన్ఫెక్షన్లతో పోరాడడంలో అత్యంత ప్రభావవంతమైనదని నిపుణులు చెబుతున్నారు. ఇది ముఖ్యంగా క్యాన్సర్ రోగులకు, మధుమేహం ఉన్న వారికి ఆశాకిరణంగా మారుతుందని తెలిపారు. ఈ యాంటీబయాటిక్ పూర్తిగా భారతదేశంలోనే రూపొంది, అభివృద్ధి అయి, క్లినికల్‌గా పరీక్షించబడిందని కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ పేర్కొన్నారు. ఔషధ రంగంలో భారతదేశాన్ని స్వావలంబన చేయడంలో ఇది ఒక ప్రధాన అడుగని అన్నారు.
నాఫిథ్రోమైసిన్ శ్వాసకోశ ఇన్ఫెక్షన్లతో పోరాడగలదని డాక్టర్ జితేంద్ర సింగ్ వివరించారు. వీటిపై ఇప్పటికే ఉన్న యాంటీ బయాటిక్స్ ఇకపై పనిచేయవు. క్యాన్సర్ రోగులు లేదా అనియంత్రిత మధుమేహంతో బాధపడుతున్న వారితో సహా బలహీనమైన రోగనిరోధక వ్యవస్థలు ఉన్న రోగులకు ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. భారతదేశం 10,000 కంటే ఎక్కువ మానవ జన్యువులను క్రమం చేయడం పూర్తి చేసిందని మంత్రి పేర్కొన్నారు. ఇప్పుడు దీనిని పది లక్షలకు పెంచడమే లక్ష్యమన్నారు. ఇది జన్యు పరిశోధనలో గణనీయమైన పురోగతిని సూచిస్తుందన్నారు. జన్యు చికిత్స ట్రయల్ 6070% మెరుగుదలను చూపించిందని, రక్తస్రావం సమస్యలు లేవని ఆయన అన్నారు. ఇది భారతదేశ వైద్య పరిశోధనకు అద్భుత విజయమని తెలిపారు. ఈ యాంటీబయాటిక్ కు సంబంధించిన ముఖ్యమైన సమాచారం ప్రపంచ ప్రఖ్యాత న్యూ ఇంగ్లాండ్ జర్నల్ ఆఫ్ మెడిసిన్ లో ప్రచురించారు. ఇది బయోమెడికల్ ఆవిష్కరణలో భారతదేశం వేగవంతమైన పురోగతి, నాయకత్వాన్ని ప్రదర్శిస్తుంది.



# 'జూబ్లీహిల్స్'లో ఓట్లు చీల్చేందుకే బీఆర్ఎస్ ఈ ఎత్తుగడ వేసింది: సీఎం రేవంత్ రెడ్డి

- **మరింత వేడెక్కిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వాతావరణం**
- **బీజేపీ-బీఆర్ఎస్ కుమ్మక్కయ్యాయంటూ రేవంత్ రెడ్డి విమర్శలు**
- **లోక్‌సభ ఎన్నికల్లోనూ ఇదే వ్యూహం అమలు చేశారన్న సీఎం**



**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్:**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మాటల యుద్ధం మరింత ముదిరింది. విపక్షాలపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో స్పందించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ కుట్ర రాజకీయాలకు పాల్పడుతోందని, జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరగబోయే ఉప ఎన్నికలో బీజేపీతో ఆ పార్టీ లోపాయికారీ ఒప్పందం చేసుకుందని తీవ్ర ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ ఓట్లను చీల్చేందుకే బీఆర్ఎస్ ఈ ఎత్తుగడ వేస్తోందని ఆయన విమర్శించారు. ఆదివారం చారిత్రక చార్మినార్ వద్ద జరిగిన రాజీవ్ గాంధీ సద్భావనా యాత్ర స్మారక సభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లోనూ బీజేపీతో బీఆర్ఎస్ రహస్య ఒప్పందం చేసుకుందని ఆయన ఆరోపించారు. ఆ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓట్లు 21 శాతం బీజేపీకి బదిలీ కావడమే వారి కుట్ర రాజకీయాలకు నిదర్శనమని అన్నారు. "ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కూడా బీఆర్ఎస్ అదే రాజకీయ వ్యూహాన్ని అనుసరిస్తోంది" అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఈ రెండు పార్టీల మధ్య పొత్తు రాజకీయాలు కొనసాగుతాయని ఆయన జోస్యం చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓట్లను చీల్చేందుకు బీఆర్ఎస్ చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, రాజకీయాల్లో యువత కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల కనీస వయసును 21 ఏళ్లకు తగ్గించేలా రాజ్యాంగ సవరణ చేయాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఓటు హక్కు వయసును 18 ఏళ్లకు తగ్గించి దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్య స్ఫూర్తిని బలోపేతం చేశారని గుర్తుచేశారు. దేశ సమగ్రతను కాపాడేందుకు రాజీవ్ గాంధీ చార్మినార్ నుంచి ప్రారంభించిన సద్భావన యాత్ర స్ఫూర్తిని కొనసాగించడానికే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

అనంతరం, కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ కేంద్ర మంత్రి సల్మాన్ ఖుర్షీద్‌కు రాజీవ్ గాంధీ సద్భావన పురస్కారాన్ని సీఎం ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీ వి. హనుమంతరావు, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ తదితర నేతలు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ హత్య కేసు
# నిందితుడు రియాజ్ దొరికాడు

**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్:**



రాష్ట్రంలో సంచలనం సృష్టించిన కానిస్టేబుల్ ప్రమోద్‌ను హత్య కేసు నిందితుడు దొరికినట్లు నిజామాబాద్ సీపీ చైతన్య అధికారిక ప్రకటన విడుదల చేశారు. నిందితుడు రియాజ్‌ను పోలీసులు ఎన్‌కౌంటర్ చేశారంటూ జరుగుతున్న ప్రచారాన్ని ఆయన ఖండించారు. నిందితుడిపై ఎలాంటి కాల్పులు జరపలేదని స్పష్టం చేశారు. ఈ మేరకు నిజామాబాద్ పోలీసు కార్యాలయం అధికారిక ప్రకటన చేసింది. అందులో..'నిజామాబాద్ టౌన్ 6 పోలిస్‌స్టేషన్ పరిధిలోని సారంగపూర్ ప్రాంతంలో ఆసిఫ్ అనే వ్యక్తిపై రియాజ్‌పై హత్యాయత్నానికి ప్రయత్నించాడు. ఆ సమయంలో జరిగిన పెనుగులాటలో ఆసిఫ్,రియాజ్‌లు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికుల సమాచారంతో ఘటనస్థలానికి చేరుకున్న పోలీసులు రియాజ్ అదుపులోకి తీసుకున్నారు. అనంతరం,అత్యవసర చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించినట్లు' పేర్కొన్నారు.



# బాలుడి దగ్గర బుల్లెట్.. మెట్రో స్టేషన్‌లో కలకలం

**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్:**

కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో బుల్లెట్ కలకలం రేపింది. మూసాపేట్ మెట్రోలో ప్రయాణించేందుకు వచ్చిన ఓ బాలుడు వద్ద బుల్లెట్ లభించింది. దీంతో మెట్రో సిబ్బంది.. పోలీసులకు సమాచారం అందించారు. బుల్లెట్‌ను స్వాధీనం చేసున్న కూకట్‌పల్లి పోలీసులు.. బాలుడిని విచారిస్తున్నారు.

నిన్న రాత్రి(అక్టోబర్ 18, శనివారం) మెట్రోలో ప్రయాణించేందుకు బాలుడు మూసాపేటలోని స్టేషన్‌కు రాగా.. మెట్రో భద్రతా సిబ్బంది ఆ బాలుడిని తనిఖీ చేశారు. ఆ బాలుడి వద్ద ఏదో అనుమానాస్పద వస్తువు ఉన్నట్లు బీప్ సౌండ్ రావడంతో సిబ్బంది అలర్ట్ అయ్యారు. బాలుడి వద్ద 9 ఎంఎం బుల్లెట్‌ను గుర్తించారు. బుల్లెట్ ఎలా వచ్చిందంటూ ఆ బాలుడిని మెట్రో సిబ్బంది ప్రశ్నించారు.

సరైన సమాధానం చెప్పకపోవడంతో మెట్రో సిబ్బంది.. పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాలుడిని పోలీస్ స్టేషన్‌కు తరలించిన పోలీసులు.. ఆ బుల్లెట్‌పై ఆరా తీశారు. పలు కోణాల్లో ఆ బాలుడిని విచారిస్తున్నారు. ఆ బాలుడి తల్లిదండ్రులను కూడా పోలీసులు ప్రశ్నిస్తున్నారు.

## ఆసిఫాబాద్ జిల్లాలో ఘోర ప్రమాదం..
# కారు ఢీకొని ముగ్గురి మృతి

**జర్నలిస్ట్ డైరీ, ఆసిఫాబాద్:**

కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో ఆదివారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆసిఫాబాద్ మండలం మోతుగూడ వద్ద జాతీయ రహదారిపై కారు.. బైక్‌ను ఢీకొట్టిన ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. వాంకిడి మండలం బెండారం గ్రామానికి చెందిన ఓ యువకుడు దీపావళి పండుగకు సోదరి, ఆమె పిల్లలను తీసుకెళ్తుండగా ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో జగన్ (27), అక్క అనసూయ(32), ప్రజ్ఞశీల్(4) మృతి చెందారు. మరో పాపకు తీవ్రగాయాలు కావడంతో కాగజ్‌నగర్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అతివేగంగా కారు నడిపి ప్రమాదానికి కారణమైన డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.



# రాష్ట్రంలో ఉపఎన్నికలు తథ్యం.. కేసీఆర్ సీఎం కాబోతున్నారు

- **పార్టీ ఫిరాయింపులపై మరోసారి సుప్రీంకోర్టుకు వెళ్తామని కేటీఆర్**
- **జూబ్లీహిల్‌స్‌లో కాంగ్రెస్‌పై బీఆర్ఎస్ తొలి దెబ్బ – కేటీఆర్**
- **రాజేంద్రనగర్, ఖైరతాబాద్‌లలో రెండో దెబ్బకు సన్నాహాలు**
- **రెండేళ్లలో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుందని కేటీఆర్ ధీమా**

**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్:**

పార్టీ ఫిరాయింపులపై మరోసారి సుప్రీంకోర్టును ఆశ్రయించనున్నామని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీపైన తొలి దెబ్బను జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బీఆర్ఎస్ కొట్టబోతోందని అన్నారు. రెండో దెబ్బను రాజేంద్రనగర్ లేదా ఖైరతాబాద్ నియోజకవర్గంలో చూపిస్తామని కేటీఆర్ హెచ్చరించారు.

‘‘కడియం శ్రీహరి ఏ పార్టీలో ఉన్నాడో ఆయనకే తెలియని పరిస్థితి. నిజంగా ధైర్యం ఉంటే ఉపఎన్నికకు వచ్చి ఎదుర్కోవాలి’’ అంటూ కేటీఆర్ సవాల్ విసిరారు. రాష్ట్రంలో త్వరలోనే ఉపఎన్నికలు జరుగనున్నాయని, రెండు సంవత్సరాల తర్వాత బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ‘‘ప్రజలు మళ్లీ కేసీఆర్‌కే అవకాశం ఇస్తారు. ఆయననే తిరిగి ముఖ్యమంత్రిగా చూడబోతున్నారు’’ అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

# రేవంత్ రెడ్డికి బూతులు, ప్రతిపక్షాలపై తిట్లు తప్ప..

**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్:**



రేవంత్ రెడ్డికి బూతులు.. ప్రతిపక్షాల మీద తిట్లపై ఉన్న సోయి రైతుల మీద లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. రేవంత్ రెడ్డికి తిట్ల మీద ధ్యాస తప్ప.. పత్తి, మొక్క జొన్న రైతుల తిప్పలు కనపడటం లేదా అని ప్రశ్నించారు. యుద్ధప్రాదిపాదికన కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం గంగాపూర్ రైతులతో హరీశ్‌రావు ముచ్చటించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. అధిక వర్షాలు పడి ఇప్పటికే పత్తి రైతులకు దిగుబడి తగ్గి నష్టం వచ్చిందని.. ఉన్న పత్తిని కొనక కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మరింత నష్టం చేస్తుందని తెలిపారు. పత్తి మద్దతు ధర 8వేల 100 ఉంటే ప్రభుత్వం కొనక దళారులకు రైతులు 5వేల 900 లకు అమ్ముకుంటున్నారని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం పత్తి రైతులకు క్వింటాలుకి 2వేల రూపాయలు నష్టం కలిగిస్తుందని అన్నారు. రాష్ట్రంలో 6లక్షల ఎకరాలు మొక్క జొన్న సాగు జరిగిందని హరీశ్‌రావు తెలిపారు. మక్కలు మార్కెట్ లో పెట్టుకుని రైతులు పడిగాపులు కాస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే 30% 40% వరకు రైతులు దళారులకు అమ్ముకుంటున్నారని అన్నారు. ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర 2420.. దళారులకు అమ్ముకోవడం వల్ల క్వింటాలుకు 500 రూపాయలు నష్టం కలుగుతుందని చెప్పారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వలన ఎకరానికి రైతులకు రూ. 10వేలు నష్టం వస్తుందని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో సకాలంలో మక్కలు కొన్నామని.. కానీ ఇప్పుడు కాంగ్రెస్ సర్కార్‌లో మక్కలు చేతికి అందిన ఫలితం దక్కడం లేదని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి ప్రతిపక్షాల మీద నోరు పారేసుకునుడే తప్ప రైతుల మీద పట్టింపు లేదని హరీశ్‌రావు విమర్శించారు. రెండు రైతుబంధులు ఇచ్చిండు... రెండు రైతుబంధులు ఎగ్గొట్టిండని మండిపడ్డారు. సగం ఋణ మాఫీ చేసిండు.. సగం రుణ మాఫీ ఎగొట్టిండని అన్నారు. కౌలు రైతులకు రుణమాఫీ చేస్తా అని మాట తప్పిండని పేర్కొన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడు వ్యవసాయానికి 24 గంటల కరెంట్ ఉండేదని.. ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 3గంటల వరకే కరెంట్ ఇస్తున్నాడని తెలిపారు. రైతులకు 11 గంటల కరెంట్ మాత్రమే ఇస్తుండని అన్నారు. తొందరపడి పంటలను దళారులకు అమ్ముకోవద్దని రైతులకు సూచించారు. వెంటనే పత్తి, మొక్కజొన్న కేంద్రాలను ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

# పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి: గౌని శ్రీనివాస్ గౌడ్

**జర్నలిస్ట్ డైరీ, యాచారం (అక్టోబర్ 19):**




ఇటీవలి వర్షాల కారణంగా పత్తి పంటలో తేమ శాతం అధికమై, రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీజేపీ నాయకులు గౌని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. పత్తి కొనుగోలు కేంద్రాలు తేమ శాతాన్ని కారణంగా చూపుతూ పంటను తిరస్కరిస్తుండడంతో రైతుల కష్టాలు మరింత పెరిగాయని అన్నారు. వర్షం కారణంగా పత్తిలో తేమ శాతం అధికంగా ఉంటుందని అన్నారు. వర్షం వల్ల తేమ శాతం పెరగడం రైతుల తప్పు కాదని, ప్రభుత్వ యాజమాన్య కేంద్రాలు తగిన సడలింపులు ఇవ్వాలని సూచించారు.

రైతు ప్రయోజనాలను కాపాడటమే తమ బాధ్యతగా పేర్కొంటూ, తక్షణమే ప్రభుత్వం పత్తి సీసీఐ కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రయివేటు పత్తి వ్యాపారుల నుండి రైతులను రక్షించాలని అన్నారు. పత్తి కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని, తేమ శాతం ఆధారంగా రైతులకు నష్టం కలగకుండా చూడాలని శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# తెలుగు ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు: సీఎం చంద్రబాబు

**జర్నలిస్ట్ డైరీ, అమరావతి (అక్టోబర్ 19):**



దీపాన్ని పరబ్రహ్మగా భావించే పవిత్ర దినం దీపావళి అని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. "నరకాసురుడు అనే రాక్షసుడిని వధించిన రోజు ఇది. చీకట్లను పారద్రోలి వెలుగులు తీసుకొచ్చే పండుగ దీపావళి. ఈ దీపావళి ప్రజల జీవితాల్లో మరిన్ని వెలుగులు తీసుకురావాలి. రాష్ట్రం ప్రగతితో ప్రకాశించాలని ఆకాంక్షిస్తున్నా" అని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు.



# ఘనంగా జరిగిన గీత పనివారల సంఘం 68వ వార్షికోత్సవాలు

- **దుక్కి దున్నేవాడిదే భూమి...గీత గీసే వాడిదే చెట్టు...**
- **68 ఏండ్ల క్రితమే కామ్రేడ్ ధర్మ బిక్షం స్థాపించిన గీత పనివారల సంఘం**
- **13 కోట్ల నష్టపరిహారం వెంటనే విడుదల చేయాలనీ డిమాండ్..**

**సరూర్ నగర్, జర్నలిస్ట్ డైరీ (అక్టోబర్ 19):**

గీత పనివారల సంఘం తెలంగాణ రాష్ట్ర 68వ వార్షికోత్సవాలు ఆదివారం భగత్ సింగ్ నగర్‌లో ఘనంగా జరిపారు.ఈ సమావేశం గీత పనివారల సంఘం రాష్ట్ర కార్యదర్శి మారగోని ప్రవీణ్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా గీత పనివారల సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ బొమ్మగాని ప్రభాకర్ హాజరయ్యారు..ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ప్రభాకర్ మాట్లాడుతూ, గీత పనివారాల సంఘ సభ్యులకు 68వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కార్మిక, కర్షక లోకం కోసం ఎలాంటి సంఘాలు లేనప్పుడే కామ్రేడ్ ధర్మ బిక్షం1957 లోనే గీత గీసే వాడిదే చెట్టు అని ప్రత్యేకంగా కల్లు గీసే వారి కోసం గీత పనివారల సంఘం ఏర్పాటు చేశారు. తాటి చెట్ల మీద నుండి పడి ప్రమాదవశాత్తు చనిపోయిన వారి కోసం ఇచ్చే నష్టపరిహారం13 కోట్ల రూపాయలు ఇప్పటివరకు కూడా ప్రభుత్వము మంజూరు చేయడం లేదని, వెంటనే గీత కార్మికులకు ఇచ్చే నష్టపరిహారం వారి కుటుంబ సభ్యులకు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కేవిఎల్, కోఆర్డినేట్ సెక్రటరీ నాగభూషణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పి రాములు, గీత పని వారల సంఘం రాష్ట్ర సభ్యులు బాల్ రాజ్ గౌడ్, సిపిఐ పార్టీ సరూర్నగర్ మండల కార్యదర్శి బాతరాజు నర్సింహ సిపిఐ పార్టీ మాజీ సర్పంచ్ ఆర్ గోపాల్, గీత సంఘం నాయకులు జెన్ను యాలాద్రి, పాపయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గల్లీలో కాదు ఢిల్లీలో పోరాటం చేయాల్సిన అవసరం ఉంది

**జర్నలిస్ట్ డైరీ, రంగారెడ్డి జిల్లా బ్యూరో (అక్టోబర్ 19) :**



తెలంగాణ అంటే ఉద్యమాల పోరాటాల గడ్డ అని, నిరూపించాల్సిన సమయం వచ్చిందని ఆకాష్ నాయక్ అన్నారు. ఆనాడు స్వరాష్ట్ర సాధన కోసం తెలంగాణ ఉద్యమంలో తమ పదవులకు రాజీనామా చేసి తెలంగాణ ఆత్మ గౌరవం కోసం నిలబడి తమ చిత్తశుద్ధి నిరూపించుకున్నారు. అలాగే బిజెపి ఎంపీలు బీసీ రిజర్వేషన్ల చట్టసభల్లో అమలయ్యే విధంగా తెలంగాణ బిజెపి ఎంపీలు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు బలంగా తమ వాదనలో వినిపించాల్సిన అవసరం ఉందన్నారు. బీసీలకు తగిన రిజర్వేషన్లు దక్కాలంటే కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాల్సిన అవసరం ఉందని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎనిమిది మంది బిజెపి ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు, ఎనిమిది మంది ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎమ్మెల్సీలు ఉన్నప్పటికీ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై కేంద్రాన్ని ఒత్తిడి చేయడంలో వారంతా విఫలమయ్యారని విమర్శించారు.

ఆకాష్ నాయక్ మాట్లాడుతూ ...బీసీల పట్ల నిజమైన చిత్తశుద్ధి ఉంటే, బిజెపి ఎంపీలు, మంత్రులు వెంటనే రాజీనామా చేసి తమ నిబద్ధతను నిరూపించుకోవాలి. కేవలం నాటకాలతో, మాటలతో ప్రజలను మోసం చేయడం ఆపాలి. ఈ దేశ ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారు. నిజంగా బీసీలకు న్యాయం చేయాలనుకుంటే, కేంద్రంలో ఎందుకు ముందుకు తీసుకెళ్లడం లేదని? అని ప్రశ్నించారు.

అలాగే రాష్ట్ర ప్రభుత్వం కూడా కేవలం రాష్ట్ర స్థాయిలో కాకుండా ఢిల్లీ జంతర్ మంతర్‌లో నిరసనలు చేపట్టి, బీసీల హక్కుల కోసం గళమెత్తాలని ఆయన సూచించారు. “గల్లీల్లో కాదు, ఢిల్లీలోనే" బీసీల హక్కుల కోసం గళం వినిపించాల్సిన సమయం వచ్చిందని గుర్తుచేశారు.ప్రతిపక్ష పార్టీలు కూడా బీసీల పట్ల కపట ప్రేమను మానుకుని, నిజమైన ప్రేమను ఆచరణలో చూపిస్తూ బలమైన పోరాటానికి రంగంలోకి దిగాలని ఆకాష్ నాయక్ పిలుపునిచ్చారు.

# ధంతేరస్ ధమాకా: ఒక్కరోజే లక్ష కార్లు.. రూ.10,000 కోట్ల వ్యాపారం!

- **రికార్డు స్థాయిలో కార్లు, బంగారం కొనుగోళ్లు**
- **అమ్మకాల్లో అదరగొట్టిన టాటా, హ్యుందాయ్, మారుతీ సుజుకీ**
- **బంగారం, వెండి అమ్మకాల్లోనూ 25 శాతం భారీ వృద్ధి**
- **మార్కెట్లలో కొత్త ఉత్సాహం నింపిన జీఎస్టీ 2.0 సంస్కరణ**

ధనత్రయోదశి (ధంతేరస్) పర్వదినం భారత ఆటోమొబైల్ మార్కెట్లో సరికొత్త రికార్డులు సృష్టించింది. పండగ కళతో కేవలం 24 గంటల వ్యవధిలో దేశవ్యాప్తంగా లక్షకు పైగా కార్లు డెలివరీ అయ్యాయి. పరిశ్రమ వర్గాల అంచనా ప్రకారం, ఈ అమ్మకాల విలువ ఏకంగా రూ.8,500 కోట్ల నుంచి రూ.10,000 కోట్ల వరకు ఉంటుందని తెలుస్తోంది.

పండగ సీజన్‌లో పెరిగిన డిమాండ్, జీఎస్టీ 2.0 సంస్కరణలు తెచ్చిన సానుకూల వాతావరణం ఈ అమ్మకాల జోరుకు ప్రధాన కారణంగా నిలిచాయి. మారుతీ సుజుకీ, టాటా మోటార్స్, హ్యుందాయ్ మోటార్ ఇండియా వంటి దిగ్గజ సంస్థలు భారీ అమ్మకాలతో పండగను ఘనంగా జరుపుకున్నాయి. వినియోగదారుల్లో పెరిగిన కొనుగోలు శక్తి, ఆత్మవిశ్వాసం ఈ రికార్డులకు బాటలు వేశాయి.

ఈ అమ్మకాలపై టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్ చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ అమిత్ కామత్ మాట్లాడుతూ, "ఈ ఏడాది మంచి ముహూర్తాల కారణంగా ధనత్రయోదశి, దీపావళి డెలివరీలు రెండు మూడు రోజుల పాటు కొనసాగాయి. మార్కెట్లో డిమాండ్ చాలా బలంగా ఉంది. ఈ పండగ సీజన్‌లో మేము 25,000 పైగా వాహనాలను డెలివరీ చేయాలని భావిస్తున్నాం" అని తెలిపారు.

ఇదే తరహా అభిప్రాయాన్ని హ్యుందాయ్ మోటార్ ఇండియా సీఓఓ తరుణ్ గార్గ్ వ్యక్తం చేశారు. "వినియోగదారుల నుంచి బలమైన స్పందన లభించింది. గతేడాదితో పోలిస్తే సుమారు 20 శాతం అధికంగా, దాదాపు 14,000 వాహనాలను డెలివరీ చేయనున్నాం" అని అన్నారు.

ఈ పండగ ఉత్సాహం కేవలం వాహన రంగానికే పరిమితం కాలేదు. బంగారం, వెండి అమ్మకాలు కూడా విలువ పరంగా 25 శాతానికి పైగా పెరిగాయి. ఆల్ ఇండియా జెమ్ అండ్ జ్యువెలరీ డొమెస్టిక్ కౌన్సిల్ (GJC) ప్రకారం, బంగారం ధరలు తగ్గడంతో కొనుగోళ్లు ఊపందుకున్నాయి. ఈ సీజన్‌లో నగల అమ్మకాలు రూ.50,000 కోట్లు దాటుతాయని జీజేసీ ఛైర్మన్ రాజేశ్ రోక్డే అంచనా వేశారు. మొత్తంగా, ధనత్రయోదశి రోజున దేశంలో జరిగిన వ్యాపారం రూ.1 లక్ష కోట్లు దాటినట్లు కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ (CAIT) అంచనా వేసింది.

మొత్తం మీద, పండగల జోష్, మెరుగుపడిన ఆర్థిక పరిస్థితులు, పన్ను సంస్కరణలు కలిసి ఈ ఏడాది రిటైల్ మార్కెట్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. ఇటీవలి కాలంలో ఇంతటి సానుకూల వాతావరణం ఇదేనని నిపుణులు విశ్లేషిస్తున్నారు.



# ఇద్దరి వ్యక్తిగత గొడవలతో ఆ రెండు కులాలకు ఏమిటి సంబంధం?

- **నెల్లూరు జరిగిన ఘటనకు వైసీపీ కులం రంగు పులిమింది..**
- **ఇద్దరి మధ్య వ్యక్తిగత గొడవలను ఆ రెండు కులలాలకు ఏమిటీ కారణం..**
- **రాష్ట్రంలో వదంతులు, విష ప్రచారాలను ప్రజలు నమ్మవద్దు: మంత్రి నిమ్మల రామానాయుడు**

**జర్నలిస్ట్ డైరీ, ఆంధ్రప్రదేశ్:**

నెల్లూరు జిల్లాలో జరిగిన ఘటనకు కులం రంగు పులిమి వైసీపీ విష ప్రచారం చేయడం ఆ పార్టీ రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని మంత్రి నిమ్మల రామానాయుడు ఆరోపించారు. శవ రాజకీయాలు సృష్టించి ఆ మంటల్లో చలి కాచుకోవాలని చూస్తుందని అన్నారు. ఇద్దరు వ్యక్తిగత గొడవలకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆ రెండు కులాలకు ఏమిటి సంబంధం అని ప్రశ్నించారు. నిందితుడ్ని ప్రభుత్వం ఏమైనా వెనకేసుకొచ్చిందా? అరెస్టు చేయకుండా ఆపిందా? అని క్వశ్చన్ చేశారు. కోడి గుడ్డుకి.. బోడి గుండుకి ముడి పెట్టినట్టు వైసీపీ వికృత చేష్టలకు, దిగజారుడు రాజకీయాలకు రాష్ట్ర ప్రజలు ఛీ కొడుతున్నారు.. కాపులపై వైసీపీ ఒలకబోస్తున్న మొసలి కన్నీరు చూసి ఆ సామాజిక వర్గం నేతలే నివ్వెర పోతున్నారని మంత్రి నిమ్మల రామానాయుడు మండిపడ్డారు. ఆక, అన్న ఎన్టీఆర్ దగ్గర నుంచి నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు వరకు తెలుగుదేశం పార్టీ కాపులకు చేసిన మేలు, ఆ సామాజిక వర్గం నేతల గుండెల్లో ఉందని మంత్రి నిమ్మల అన్నారు. కాపులకు రాజకీయ అధికారంలో అత్యధిక భాగస్వామ్యం కల్పించిన పార్టీ తెలుగుదేశమేనన్న సంగతిని గణాంకాలు చూస్తే వాస్తవాలు వెల్లడవుతాయి అన్నారు. పేటీఎం బ్యాచులతో, పెయిడ్ ఆర్టిస్టులతో వైసీపీ మీడియాతో కులాల మధ్య చిచ్చు పెట్టడం దేశద్రోహ కన్నా దారుణమని చెప్పుకొచ్చారు. విష ప్రచారాలు చేసే అసాంఘిక శక్తుల పైనా, వారిని వెనక ఉండి నడిపిస్తున్న వారి పైనా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే, రాజకీయ ముసుగులో నేరగాళ్లు సృష్టించే వదంతులు, చేసే విష ప్రచారాలు నమ్మవద్దని ప్రజలకు మంత్రి నిమ్మల రామానాయుడు విజ్ఞప్తి చేశారు.



# నేను పరామర్శించడానికి వస్తే పోలీసులు ఎందుకు ఉన్నారు..?

- **నెల్లూరు జిల్లా రాళ్లపాడులో హత్యాయత్నం ఘటన..**
- **గాయపడిన బాధితులకు భరోసా కల్పించిన మాజీ మంత్రి అంబటి..**
- **నేను పరామర్శించడానికి వస్తే పోలీసులు ఎందుకు ఉన్నారు: అంబటి రాంబాబు**

**జర్నలిస్ట్ డైరీ, ఆంధ్రప్రదేశ్:**

నెల్లూరు జిల్లా రాళ్లపాడులో జరిగిన హత్యాయత్నం ఘటనలో గాయపడి గుంటూరులోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఇద్దరు యువకులను మాజీ మంత్రి అంబటి రాంబాబు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నెల్లూరులో జరిగింది ఒక మారణఖండగా చెప్పవచ్చు అన్నారు. పేద కుటుంబంలో పుట్టిన ముగ్గురు మీద ఉద్దేశపూర్వకంగా కారుతో హత్యాయత్నం చేశారు అని ఆరోపించారు. ప్రమాదం అని ఒక చిన్న కేసు నమోదు చేసినట్లు తెలిసింది.. కాబట్టి, బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు వైసీపీ పోరాడుతుంది అని ఆయన చెప్పుకొచ్చారు. ఈ రోజు నేను పరామర్శించడానికి వస్తే పోలీసులు ఎందుకు ఉన్నారు?.. వారి ఉద్దేశం ఏమిటి? అని ప్రశ్నించారు. బాధితులకు మేము అండగా ఉంటామని మాజీ మంత్రి అంబటి రాంబాబు వెల్లడించారు.

# గురుకుల పాఠశాలల పార్ట్‌టైమ్ ఉపాధ్యాయులకు ఏపీ హైకోర్టులో స్వల్ప ఊరట

- **తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు పార్ట్ టైమ్ ఉపాధ్యాయులకు ఎటువంటి ఆటంకం కలిగించొద్దన్న హైకోర్టు**
- **పిటిషనర్ల తరపున వాదనలు వినిపించిన కర్రా మాధవి**
- **తదుపరి విచారణను నవంబర్ 17కి వాయిదా**

**జర్నలిస్ట్ డైరీ, ఆంధ్రప్రదేశ్:**

ఆంధ్రప్రదేశ్‌లోని బాలయోగి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో పనిచేస్తున్న పార్ట్‌టైమ్ ఉపాధ్యాయులకు ఏపీ హైకోర్టు స్వల్ప ఊరట కల్పించింది. ఈ ఉపాధ్యాయులను విధులనుంచి తొలగించరాదని, తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు వారికి ఉద్యోగాల్లో ఎటువంటి ఆటంకం కలిగించవద్దని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. జస్టిస్ న్యాపతి విజయ్ ఈ కేసును విచారించారు. సాంఘిక సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి, గురుకుల విద్యా సంస్థల సొసైటీ కార్యదర్శి, వివిధ జిల్లాల కోఆర్డినేటర్లు, గురుకుల పాఠశాలల ప్రిన్సిపాళ్లకు న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను నవంబర్ 17కి వాయిదా వేసింది. వివిధ జిల్లాలకు చెందిన 24 మంది పార్ట్ టైమ్ ఉపాధ్యాయులు హైకోర్టును ఆశ్రయించారు. 2009 నుంచి నిరంతరంగా పనిచేస్తున్న తమ సేవలను ప్రభుత్వం క్రమబద్ధీకరించకపోవడమే కాకుండా, ఇటీవల విధులకు హాజరుకావద్దని అధికారులు మౌఖికంగా చెప్పారని వారు వాదించారు. తమ సర్వీసును గుర్తించి శాశ్వత ఉద్యోగులుగా మార్చాలని పిటిషనర్లు కోరారు. పిటిషనర్ల తరపున న్యాయవాది కర్రా మాధవి వాదనలు వినిపిస్తూ.. "హైకోర్టు ఇప్పటికే ఫిబ్రవరి 12న ప్రభుత్వం పిటిషనర్ల సేవలను క్రమబద్ధీకరించే అంశాన్ని పరిశీలించాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. కానీ అధికారులు వాటిని పట్టించుకోలేదు. అంతేకాకుండా, విధులకు హాజరుకావొద్దని మౌఖిక ఆదేశాలు ఇవ్వడం చట్ట విరుద్ధం" అని తెలిపారు. ఇక ప్రభుత్వ తరపున స్టాండింగ్ కౌన్సెల్ రవికుమార్, ప్రభుత్వ సహాయ న్యాయవాది వాదిస్తూ, "పార్ట్ టైమ్ టీచర్ల నియామకం కేవలం స్టాప్ గ్యాప్ అరేంజ్‌మెంట్ భాగంలో జరిగింది.

# దీపావళి వేళ పారిశ్రామిక రంగానికి తియ్యని కబురు చెప్పిన సీఎం చంద్రబాబు

- **పరిశ్రమలకు ఏపీ ప్రభుత్వం దీపావళి కానుక**
- **పెండింగ్‌లో ఉన్న ప్రోత్సాహకాల కింద తొలి విడత నిధులు**
- **రూ. 1,500 కోట్లు విడుదల చేస్తున్నట్టు సీఎం ప్రకటన**
- **ఆర్థిక సవాళ్లు ఉన్నప్పటికీ పరిశ్రమలకు అండగా ఉంటామని స్పష్టీకరణ**
- **పెట్టుబడిదారుల విశ్వాసాన్ని బలోపేతం చేస్తామన్న చంద్రబాబు**

**జర్నలిస్ట్ డైరీ, ఆంధ్రప్రదేశ్:**

దీపావళి పర్వదినం సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లోని పారిశ్రామిక రంగానికి రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. పరిశ్రమలకు చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రోత్సాహకాలకు సంబంధించి తొలి విడతగా రూ. 1,500 కోట్లను విడుదల చేస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ఈ పండుగ చీకటిపై వెలుగు సాధించే విజయానికి ప్రతీక అని, ఈ స్ఫూర్తితోనే పారిశ్రామిక ప్రగతికి బాటలు వేస్తున్నామని ఆయన తెలిపారు.

ఆర్థికంగా అనేక సవాళ్లు ఎదురవుతున్నప్పటికీ, పారిశ్రామిక రంగానికి అండగా నిలబడాలన్న తమ నిబద్ధతలో వెనకడుగు వేసేది లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పెట్టుబడిదారులలో విశ్వాసాన్ని బలోపేతం చేసి, రాష్ట్రాన్ని వ్యాపారానికి, అభివృద్ధికి అత్యంత ప్రాధాన్య గమ్యస్థానంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు స్పందిస్తూ, "ఆశావహ దృక్పథమే పురోభివృద్ధికి చోదకశక్తి.



ఈ నమ్మకంతోనే ఉజ్వల భవిష్యత్తు వైపు రాష్ట్రాన్ని నడిపించే మార్గాన్ని ప్రకాశవంతం చేస్తూనే ఉంటాం" అని పేర్కొన్నారు. పరిశ్రమలకు ప్రోత్సాహకాలు అందించడం ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయగలమని ప్రభుత్వం విశ్వాసం వ్యక్తం చేసింది. తాజా నిర్ణయంతో పారిశ్రామిక వర్గాల్లో నూతనోత్సాహం నెలకొంది.

# ఆ ఒక్క ఫోన్ కాల్‌తోనే ఏపీకి గూగుల్: మంత్రి నారా లోకేశ్

- **ఆస్ట్రేలియాలో నారా లోకేశ్ పర్యటన**
- **సిడ్నీలో తెలుగు డయాస్పొరాతో సమావేశం**
- **ఏపీకి గూగుల్ సిటీ రావడం వెనుక కేంద్రం సహకారం ఉందని వెల్లడి**
- **ప్రధాని జోక్యంతో గూగుల్ కోసం చట్ట సవరణ**
- **పవన్‌తో కలిసి 15 ఏళ్లు రాష్ట్రాన్ని పాలించడమే లక్ష్యం అంటూ వ్యాఖ్యలుస**
- **గూగుల్ ఎంత ముఖ్యమో.. ఎంఎస్ఎంఈలు కూడా అంతే ముఖ్యమని స్పష్టీకరణ**

**జర్నలిస్ట్ డైరీ, ఆంధ్రప్రదేశ్:**

రాష్ట్రానికి 'గూగుల్ ఏఐ డేటా సెంటర్' రావడం వెనుక కేంద్ర ప్రభుత్వ సహకారం ఎంతో ఉందని, సాక్షాత్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జోక్యంతోనే ఇది సాధ్యమైందని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. తాను గూగుల్ సంస్థను ఆంధ్రప్రదేశ్‌కు రావాలని కోరినప్పుడు, కేంద్ర చట్టాల్లో కొన్ని సవరణలు అవసరమని వారు చెప్పారని గుర్తుచేశారు. ఆ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఫోన్ ద్వారా ప్రధాని మోదీ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో మాట్లాడి ఆ చట్టాలను సవరించేలా చేశారని లోకేశ్ వివరించారు. ఈ కేంద్ర ప్రభుత్వ చొరవతోనే గూగుల్ లాంటి ప్రపంచ ప్రఖ్యాత సంస్థ ఏపీకి వచ్చిందని ఆయన స్పష్టం చేశారు.



ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా సిడ్నీ క్రికెట్ గ్రౌండ్ ప్రాంగణంలోని బ్రూవర్స్ పెవిలియన్ నోబుల్ డైనింగ్ రూమ్‌లో ఏపీఎన్ఆర్‌టీ ఆధ్వర్యంలో జరిగిన ఆస్ట్రేలియా తెలుగు డయాస్పొరా సమావేశానికి మంత్రి లోకేశ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు కీలక విషయాలను పంచుకున్నారు.

**కేంద్ర సహకారంతోనే రాష్ట్ర ప్రగతి**

కేవలం గూగుల్ మాత్రమే కాకుండా, కొప్పర్తి నోడ్, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ నోడ్, ఎన్టీపీసీ గ్రీన్ ప్రాజెక్ట్, నక్కపల్లి ఫార్మాసిటీ వంటి అనేక కీలక ప్రాజెక్టులు కూడా కేంద్ర ప్రభుత్వ తోడ్పాటుతోనే రాష్ట్రంలో రూపుదిద్దుకుంటున్నాయని ఆయన తెలిపారు. ఆర్సెల్లర్ మిట్టల్ ప్రాజెక్ట్ విషయంలోనూ కేంద్రం ఇలాగే సహకరించిందని, ఒక్క జూమ్ కాల్ ద్వారా దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్‌ను అనకాపల్లికి తీసుకురాగలిగామని అన్నారు. తనకు గూగుల్ వంటి పెద్ద సంస్థలు ఎంత ముఖ్యమో, మధ్యతరహా, చిన్నతరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈ) కూడా అంతే ముఖ్యమని లోకేశ్ స్పష్టం చేశారు.

**పవన్‌తో కలిసి 15 ఏళ్ల ప్రయాణం**

జనసేన అధినేత పవన్ కల్యాణ్‌తో తమ పొత్తు ఎంతో స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగుతోందని లోకేశ్ పేర్కొన్నారు. పొత్తుల్లో చిన్న చిన్న సమస్యలు సహజమే అయినా, రాబోయే 15 ఏళ్ల పాటు కలిసికట్టుగా రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించాలన్నదే తమ ఉమ్మడి లక్ష్యమని పవన్ పదేపదే చెబుతున్నారని గుర్తుచేశారు. గత ఐదేళ్ల పాలనలో పీపీఏలు, ప్రాజెక్టులను రద్దు చేయడం వల్ల రాష్ట్రం, దేశం తీవ్రంగా నష్టపోయాయని, ఆ చేదు అనుభవం పునరావృతం కాకుండా చంద్రబాబు, పవన్ కల్యాణ్ రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారని అన్నారు. అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని నంబర్ 1 స్థానంలో నిలపడమే తమ ఏకైక అజెండా అని, తెలుగువారు మళ్లీ గర్వంగా తలెత్తుకునే రోజులు తీసుకువస్తామని ధీమా వ్యక్తం చేశారు.

**ప్రవాసాంధ్రులే మన బ్రాండ్ అంబాసిడర్లు**

విదేశాల్లో స్థిరపడిన తెలుగువారంతా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని లోకేశ్ పిలుపునిచ్చారు. "మీరు మీ కంపెనీలలో రాష్ట్రం గురించి మాట్లాడితే, నా కన్నా మార్కెటింగ్ సులభంగా జరుగుతుంది. ఏదైనా కంపెనీ భారత్‌లో పెట్టుబడులు పెట్టాలనుకుంటే మా దృష్టికి తీసుకురండి, ఆ డీల్ పూర్తి చేసే బాధ్యత మేం తీసుకుంటాం" అని ఆయన భరోసా ఇచ్చారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని, ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చే లక్ష్యంలో పాలుపంచుకోవాలని కోరారు. ప్రవాసాంధ్రుల పెట్టుబడులకు మద్దతుగా ఏపీఎన్ఆర్‌టీలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి, దానిని ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డుకు అనుసంధానం చేస్తామని హామీ ఇచ్చారు. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లలో ఉన్న తెలుగువారికి, ఇక్కడ చదువుకుంటున్న విద్యార్థులకు ఏపీఎన్ఆర్‌టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని లోకేశ్ తెలిపారు. అనంతరం ప్రవాసాంధ్రులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. ఈ కార్యక్రమంలో సిడ్నీలోని భారత కాన్సులేట్ జనరల్ డాక్టర్ ఎస్. జానకి రామన్, ఏపీఎన్ఆర్‌టీఎస్ ప్రెసిడెంట్ డాక్టర్ వేమూరి రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి ఊరట... అమెరికా వెళ్లేందుకు కోర్టు అనుమతి

- **ఎంపీ మిథున్ రెడ్డి ఈ నెల 23 నుంచి నవంబర్ 4 వరకు అమెరికా వెళ్లేందుకు అనుమతి మంజూరు చేసిన ఏసీబీ కోర్టు**
- **రూ.50 వేల విలువ గల రెండు జామీను బాండ్లను సమర్పించాలని ఆదేశించిన కోర్టు**
- **న్యూయార్క్ పర్యటన ముగించుకుని తిరిగి రాగానే పాస్‌పోర్టును సిట్ అధికారులకు అప్పగించాలని షరతు**

**జర్నలిస్ట్ డైరీ, ఆంధ్రప్రదేశ్:**

ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో నిందితుడిగా ఉన్న వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి ఏసీబీ కోర్టులో ఊరట లభించింది. న్యూయార్క్ పర్యటనకు సంబంధించిన ఆయన అభ్యర్థనను విజయవాడ ఏసీబీ కోర్టు అనుమతించింది. ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో మిథున్ రెడ్డి ఏ4గా ఉన్నారు. ఈ కేసులో ఆయనకు ఇదివరకే బెయిల్ మంజూరు అయింది. అమెరికా వెళ్లే భారత పార్లమెంట్ సభ్యుల బృందంలో మిథున్ రెడ్డి కూడా ఉండటంతో ఆయన విదేశీ పర్యటనకు వెళ్ళేందుకు కోర్టు అనుమతి తీసుకోవలసి వచ్చింది.



ఈ క్రమంలో అమెరికా వెళ్ళేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ ఏసీబీ కోర్టులో మిథున్ రెడ్డి పిటిషన్ దాఖలు చేయగా, ఈ పిటిషన్‌పై కోర్టు విచారణ జరిపింది. ఇరుపక్షాల వాదనలు ముగియగా, నిన్న ఏసీబీ కోర్టు తీర్పు వెలువరించింది. ఈ నెల 23 నుంచి నవంబర్ 4 వరకు ఆయన అమెరికా పర్యటనకు వెళ్ళేందుకు కోర్టు షరతులతో కూడిన అనుమతి మంజూరు చేసింది. రూ. 50 వేల విలువ గల రెండు జామీను బాండ్లను సమర్పించాలని మిథున్ రెడ్డిని ఆదేశించింది. అదనంగా, న్యూయార్క్‌లో ఎక్కడ బస చేయనున్నారో, పూర్తి చిరునామా వివరాలను కోర్టుకు అందజేయాలని కూడా ఉత్తర్వులో పేర్కొంది. అలాగే, ఈమెయిల్ ఐడీ, ఫోన్ నంబర్లను వెంటనే కోర్టుకు తెలియజేయాలని ఆదేశించింది. న్యూయార్క్ పర్యటన ముగించుకుని తిరిగి వచ్చిన వెంటనే పాస్‌పోర్టును సిట్ అధికారులకు అప్పగించాలని షరతు విధించింది. అదేవిధంగా, న్యూయార్క్ వెళ్ళడానికి బుక్ చేసిన విమాన టికెట్ల ఫోటో కాపీలను కోర్టులో సమర్పించాలని విజయవాడ ఏసీబీ కోర్టు స్పష్టం చేసింది.

# నకిలీ మద్యం కేసులో ఏ విచారణకైనా సిద్ధం..



- **చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు..**
- **అద్దెపల్లి జనార్ధన్, జయచంద్రారెడ్డి స్నేహితులని మీరే చెప్పారు..**
- **జనార్దన్‌కు రెడ్ కార్పెట్ వేసి రప్పించి, అతడితో నా పేరు చెప్పించారు..**
- **నకిలీ మద్యం కేసులో ఏ విచారణకైనా నేను సిద్ధం: జోగి రమేష్**

**జర్నలిస్ట్ డైరీ, ఆంధ్రప్రదేశ్:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంచలనం రేపుతున్న నకిలీ మద్యం కేసులో తన పేరును చేర్చడంపై మాజీ మంత్రి, వైసీపీ నేత జోగి రమేశ్ స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. అద్దెపల్లి జనార్ధన్, జయ చంద్రారెడ్డి స్నేహితులని మీరే చెప్పారు అని గుర్తు చేశారు. ఇక, జనార్ధన్ కు రెడ్ కార్పెట్ వేసి మీరే రప్పించారు అన్నారు. ఆయనతో నా పేరు చెప్పించారు.. కస్టడీలో ఉన్న వ్యక్తి వీడియో ఎలా బయటకు వచ్చింది అని మాజీ మంత్రి ప్రశ్నించారు. అయితే, నకిలీ మద్యం కేసులో ఏ విచారణకు అయినా నేను సిద్ధంగా ఉన్నాను, లై డిటెక్టర్ పరీక్షకు కూడా సిద్ధం, ఎక్కడికైనా వస్తాను అని జోగి రమేశ్ సవాల్ విసిరారు.

ఇక, నన్ను జైలుకు పంపించాలని చంద్రబాబు ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని మాజీ మంత్రి జోగి రమేశ్ తెలిపారు. జయ చంద్రారెడ్డికి మీరు టిక్కెట్ ఎలా ఇచ్చారు అని క్వశ్చన్ చేశారు. టికెట్ ఇచ్చినప్పుడు ఆయన లిక్కర్ వ్యాపారం చేస్తున్నారని తెలియదా అన్నారు. ఈ కేసులో విచారణతో పాటు తిరుమల, బెజవాడ దుర్గమ్మ ఆలయానికి వచ్చి ప్రమాణం చేస్తా, లేదంటే చంద్రబాబు ఇంటికైనా వచ్చి ప్రమాణం చేస్తాను అని ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో మంచి నీటి కుళాయిల కన్నా బెల్టు షాపులే ఎక్కువగా ఉన్నాయని వైసీపీ నేత జోగి రమేశ్ విమర్శించారు.

# హ్యాపీ దీపావళి.. నయా నరకాసురులను ఎన్నికల్లో ప్రజలు ఓడించారు

- **తెలుగు ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు చెప్పిన ఏపీ డిప్యూటీ సీఎం..**
- **నయా నరకాసురులకు ప్రజాస్వామ్య యుద్ధంలో ప్రజలందరూ ఓడించారు..**
- **దీపావళి వేడుకల్లో టపాసులు కాల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి: డిప్యూటీ సీఎం పవన్**

**జర్నలిస్ట్ డైరీ, ఆంధ్రప్రదేశ్:**

తెలుగు ప్రజలందరికీ హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు తెలిపారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.



దీప కాంతులతో శోభాయమానంగా.. సంప్రదాయబద్ధంగా నిర్వహించుకొనే పండగ దీపావళి.. మన భారతదేశంలో చేసుకునే ప్రతీ పండుగకి ఒక పరమార్థం ఉంది.. మనకు జీవన శైలిని నేర్పుతుంది.. చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళిని నిర్వహించుకుంటామని తెలియజేశారు. దీపావళి స్ఫూర్తితో నయా నరకాసురులను ప్రజాస్వామ్య యుద్ధంలో ప్రజలందరూ కలిసి ఓడించారు అంటూ పవన్ కళ్యాణ్ ఎద్దేవా చేశారు.

ఇక, ఈ నయా నరకాసురులు మారీచుల్లాంటి వారు.. రూపాలు మార్చుకొంటూ తమను ఓడించారనే అక్కసుతో.. ప్రజల మధ్య విభేదాలు సృష్టించి, అశాంతి రేకెత్తించే కుట్రలకు దిగుతున్నారు అని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. కాబట్టి ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండి.. ఇలాంటి నయా నరకాసురులకు, వారి అనుచర గణానికి ఎప్పటికప్పుడు గుణపాఠం చెప్పాలి అని కోరారు. ఆడపడుచులు సత్యభామ స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలి.. అలాగే, ఈ వేడుకల్లో టపాసులు కాల్చేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని సూచించారు. దీపావళిని పర్యావరణహితంగా చేసుకోవాలని డిప్యూటీ సీఎం పవన్ ఆకాంక్షించారు.



# దీపావళి విశిష్టత

దీపావళి: చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే పండుగ. ఇంట్లోని ప్రతికూల శక్తులను తొలగించి నూతన వెలుగులు తీసుకొచ్చే గొప్ప పండుగ. హిందువులతో పాటు జైనులు, బౌద్ధులు, సిక్కులు, ఇతర మతస్తులు ఆరోగ్యం, సంతోషాన్ని కోరుకుంటూ సెలబ్రేట్ చేసుకునే పర్వదినమే దీపావళి. ఈ

## ధన్వంతరి జయంతి

ధన్వంతరి జయంతి ఆరోగ్యానికి, ఔషధాలకు అధిపతి అయిన ధన్వంతరి, క్షీరసాగర మథనంలో ఉద్భవించాడు. ఆయుర్వేద వైద్యులు చికిత్స ప్రారంభించేటప్పుడు ఆయనను స్మరించుకుంటారు. ఈ రోజు ధన్వంతరిని పూజిస్తే ఆరోగ్యం, మహాభాగ్యం కలుగుతుందని నమ్ముతారు.



## దీపాలను వెలిగించి

రామాయణంలో దీపావళి ప్రస్తావన ఉంది. పురాణాల ప్రకారం, నరకాసురుడు శ్రీహరి చేతిలో చావు పొందుతాడు, దీంతో అందరూ ఆనందంతో పండుగ చేసుకుంటారు. చతుర్దశి నాడు నరకుడు చనిపోతాడు, తరువాత రోజు దీపాలు వెలిగించి సంబరాలు చేసుకుంటారు. దీపావళి అంటే దీపాల వరస అని అర్థం. కొన్ని ప్రాంతాల్లో దీపావళిని ఐదు రోజుల పండుగగా జరుపుకుంటారు, ఆశ్వయుజ బహుళ త్రయోదశి నుంచీ మొదలు, కార్తీక శుద్ధ విదియ 'భగినీహస్త భోజనం'తో ముగుస్తుంది.

## ధన త్రయోదశి

ధన త్రయోదశి రోజున ఇంటిని శుభ్రం చేసి, కొత్తగా కొనుగోలు చేసిన వెండి, బంగారు ఆభరణాలు పూజిస్తారు. ఈ రోజున పూజించిన వారికి ధనలక్ష్మి అష్టైశ్వర్యాలను ప్రసాదిస్తుందని నమ్ముతారు. పురాణాలు ధన త్రయోదశి రోజున లక్ష్మీ దేవి ఉద్భవించినట్లు చెప్తున్నాయి. ఈ రోజు ఏ వస్తువు కొనుగోలు చేసి శుభం జరుగుతుందని చాలా మంది నమ్ముతారు.

## ఆచారాలు


అమావాస్య రోజు ఇంటిని శుభ్రం చేసి, పిండి వంటలు తయారు చేస్తారు. సంధ్యా సమయంలో గోగు కర్రలకు కాగడాలు కట్టి వెలిగించి, 'దిబ్బి దిబ్బి దీపావళి' అనే పాట పాడుతారు. ఇంటిని దీపాలతో అలంకరిస్తారు, మట్టి ప్రమిదలు, నువ్వుల నూనె వాడటం మంచిది. లక్ష్మీదేవి పూజ చేస్తే ధన ధాన్యాలు, అష్టైశ్వర్యాలు సంప్రాప్తిస్తాయని వ్యాపారులు నమ్ముతారు.

## భగినీ హస్త భోజనం

ఈ రోజును యమ ద్వితీయ లేదా భాయిదూజ్గా జరుపుకుంటారు. సోదరులు తమ సోదరి చేతి భోజనం తింటే మృత్యు భయాలు తొలగిపోతాయి. యముడు తన సోదరి యమునకు వెళ్లి విందు స్వీకరిస్తాడు, ఇది సోదరీ, సోదరుల మధ్య అప్యాయతను ప్రతిబింబిస్తుంది. దీని ద్వారా, దీపావళి పండుగ మన జీవితాల్లో ఆనందం, ఆరోగ్యం మరియు ధనాన్ని తీసుకురావాలని ఆశించబడు తుంది







# పొటాటో రోస్ట్ ఇలా తయారు చేయండి

| కావాల్సివి |
|---|
| పది బేబీ పొటాటో |
| 2 చెంచాల నూనె |
| పావు టీస్పూన్ జీలకర్ర |
| పావు టీస్పూన్ ఆవాలు |
| చిటికెడు ఇంగువ |
| కరివేపాకు రెమ్మ |
| 1 ఉల్లిపాయ సన్నటి ముక్కల తరుగు |
| అరచెంచాడు అల్లం వెల్లుల్లి ముద్ద |
| పావు టీస్పూన్ పసుపు |
| అరచెంచాడు కారం |
| అర చెంచా ధనియాల పొడి |
| అర చెంచా గరం మసాలా |
| అర చెంచా ఉప్పు |

రుచిగా ఏదైనా స్నాక్ తినాలనిపిస్తే ఇలా పొటాటో రోస్ట్ చేసుకోండి. పిల్లలకు స్నాక్ లాగానూ, లంచ్ బాక్స్ లోకి పెట్టిచ్చేయొచ్చు. ఈ సింపుల్ స్నాక్ రెసిపీ తయారీ చూసేయండి. బేబీ పొటాటో లేదా ఇంట్లో కాస్త చిన్న సైజు బంగాళదుంపలే మిగిలిపోయినా ఈ పొటాటో రోస్ట్ చేయొచ్చు. ఒక్కోటి నోట్లో పెట్టుకుని స్నాక్ లాగా తినేయొచ్చు. రుచిగా బేబీ పొటాటో రోస్ట్ రావాలంటే ఈ కొలతలు ఫాలో అయిపోండి. కావాల్సిన పదార్థాలేంటో చూడండి.

## తయారీ విధానం

### బంగాళాదుంపలను ఉడికించండి



ప్రెజర్ కుక్కర్లో బంగాళాదుంపలను తొక్కతో సహా వేయండి. మునిగేటన్ని నీళ్లు, కాస్త ఉప్పు వేసి 2 విజిల్స్ వచ్చిన తరువాత ఆపు చేయండి. చల్లారాక, తొక్క తీసి పక్కన పెట్టండి.

### బంగాళాదుంపలను వేయించండి:



కడాయిని వేడి చేసి, 2 చెంచాల నూనె వేసి, ఉడికించిన బంగాళాదుంపలను వేసి బాగా ఫ్రై చేయండి.అవి రంగు మారి, కాస్త క్రిస్పీగా అయ్యేంత వరకు ఫ్రై చేయండి.ఫ్రై చేసిన బంగాళాదుంపలను ప్లేట్లోకి తీసుకోవాలి.

### తాలింపు తయారు చేయండి

అదే కడాయిలో మిగిలిన నూనె వేడి చేసి, ఆవాలు, జీలకర్ర, ఇంగువ, కరివేపాకు వేసి తాలింపు పెట్టండి. అవన్నీ వేగాక, తరిగిన ఉల్లి పాయ ముక్కలు మరియు అల్లం వెల్లుల్లి ముద్ద కూడా వేసి, పచ్చి వాసన పోయేదాకా వేయించండి.

### మసాలా జోడించండి

ఉల్లిపాయలు కాస్త రంగు మారాక, కారం, పసుపు, ధనియాల పొడి, గరం మసాలా, ఉప్పు వేసి బాగా కలుపండి.ఇక, ముందుగా వేయించిన బంగాళాదుంపలను జోడించి, మసాలా బాగా పట్టేలా కలుపుకోవాలి.



**చివరగా:**మీ ఇష్టానుసారం కొత్తిమీర చల్లండి.వేడి వేడి స్పైసీ బేబీ పొటాటో రోస్ట్ రెడీ!ఈ స్నాక్ చాలా రుచికరంగా ఉంటుంది. పిల్లలు మరియు పెద్దలిద్దరూ ఆనందించడానికి అనువైనది!

# అలా బిల్డప్‌లు ఇవ్వడం నాకు నచ్చదు

మనం బలహీనంగా కనిపించిన ప్రతీసారి ట్రోల్స్ చేస్తూనే ఉంటారని అంటోంది అందాల తార సమంత. వైవిధ్యమైన కథలతో తెరపై సందడి చేస్తూ.. సస్పెన్స్ థ్రిల్లర్ సిరీస్‌లతో ఓటీటీ వేదికగా కూడా సత్తా చాటుతోంది భామ. అవకాశం వచ్చినప్పుడల్లా వ్యక్తిగతం, ఆరోగ్యానికి సంబంధించిన పలు విషయాల్ని పంచుకుంటూ సామాజిక మాధ్యమాల వేదికగా చురుకుగా ఉంటుంది. తాజాగా జరిగిన 'ఎన్డీటీవీ ప్రపంచ సదస్సు 2025' కార్యక్రమంలో పాల్గొన్న సమంత.. ప్రజల దృష్టిలో ఉండటం వల్ల ఎదురయ్యే సవాళ్లు, వ్యక్తిగత పోరాటాల గురించి కొన్ని ఆసక్తికర సంగతుల్ని పంచుకుంది.

''ఇప్పటి వరకు నా ప్రయాణంలో ఏ చిన్న విషయాన్ని మీరు గమనించినా.. అన్ని ప్రజల సమక్షంలో బహిరంగంగానే జరిగాయి. అది విడిపోవడం, అనారోగ్యం.. ఇలా నేను ఎదుర్కొన్న అన్ని విషయాల గురించి అందరికీ తెలుసు. ఆ సమయంలో నాపై ఎన్నో విమర్శలు వచ్చాయి. అయినప్పటికీ నేను నా నిజమైన జీవితాన్ని పంచుకోవడానికి వెనకాడలేదు. నేనేమి పరిపూర్ణురాలిని కాదు.. నేను తప్పులు చేయవచ్చు.. నేనూ తడబడవచ్చు. కానీ ప్రస్తుతం మెరుగ్గా ఉండటానికి ప్రయత్నిస్తున్నా. జీవితంలో ప్రతీది చక్కదిద్దుకున్నట్లుగా, పరిపూర్ణంగా ఉన్నట్లుగా బిల్డప్ ఇవ్వడం నాకు నచ్చదు. గుర్తింపు అనేది ఒక అంతిమ గమ్యస్థానం కాదు.. అది నిరంతరం కొనసాగే ప్రక్రియ''.

**సోషల్ మీడియాలో బాధ్యతగా వ్యవహరిస్తేనే...!**

''ఆశయాలు ఎన్ని ఉన్నా.. దానికి మంచి ఉద్దేశం, బాధ్యత ఉండాలి. నేను కూడా ఎన్నో ఆశయాలతో ఉన్నా. నేటి యువతకు చెప్పాలనుకున్నది ఒక్కటే. తమ మెంటార్స్‌ను జాగ్రత్తగా ఎంచుకోవడం చాలా ముఖ్యం. ఎందుకంటే అది వారి జీవితాన్ని మార్చేసే నిర్ణయం. సెలెబ్రిటీలు, ఉన్నత స్థానాల్లో ఉన్నవారు కూడా సోషల్ మీడియాలో బాధ్యతాయుతంగా వ్యవహరించడం చాలా ముఖ్యం''.

**ముందడుగేసి ప్రయత్నించా**

''ఊ అంటావా' పాటకు దేశవ్యాప్తంగా ఉన్న అభిమానులు ఆశ్చర్యపోయారు. ఇందులో నా డ్యాన్స్‌కు మంచి ప్రశంసలు వచ్చాయి. ఒక నటిగా నాకు నేను సవాల్ విసురుకునేందుకే ఈ గీతాన్ని ఎంచుకున్నా. ఛాలెంజింగ్‌గా తీసుకొని నేను చేయగలనో లేదో చూడాలని అనుకున్నా. నన్ను ఎప్పుడూ బోల్డ్ పాత్రల్లో ఊహించుకోలేదు. ఎవరూ కూడా నాకు అలాంటి పాత్రలు ఇవ్వరని తెలుసు. అందుకే ముందడుగేసి ప్రయత్నించి చూశా''.

**తొలి సినిమాకే అంతమారిపోయినా...**

''నేనొక సాధారణమైన కుటుంబం నుంచి వచ్చాను. నా దగ్గర ఏమీ లేదు. నా కుటుంబం భోజనం చేయడానికి కూడా ఇబ్బంది పడింది. నా మొదటి సినిమా తర్వాత అంతా మారిపోయింది. రాత్రికి రాత్రే స్టార్ అయ్యాను. పేరు, కీర్తి, సంపద, చప్పట్లు అన్నీ వచ్చాయి. నిజం చెప్పాలంటే ఆ సమయంలో వాటన్నింటినీ ఎలా ఎదుర్కోవాలో అర్థం కాలేదు. అవి నాకు ఓ లక్ష్యాన్ని గుర్తు చేశాయి. ఆ దిశగానే అడుగులు వేశాను. నిజాయతీ అనేది మన పెంపకం మీద ఆధారపడుతుంది. దానికి దూరమైతే మనలో అస్థిరత వస్తుంది''.



# ఎన్ని రూ.కోట్లు ఆఫర్ చేసినా.. అలాంటి రోల్‌లో మళ్లీ నటించను: విశాల్



తన కెరీర్‌లో సవాలు విసిరిన పాత్ర 'అవన్ ఇవన్' (తెలుగు టైటిల్ వాడు వీడు) అని, ఎన్ని రూ.కోట్లు ఆఫర్ చేసినా అలాంటి పాత్రలో మళ్లీ నటించే ప్రసక్తే లేదని విశాల్ అన్నారు. ఆ రోల్ కోసం శారీరకంగా, మానసికంగా ఎంతో శ్రమపడ్డానని తెలిపారు. బాలా తెరకెక్కించిన ఈ సినిమాలో ఆర్య మరో హీరో. 2011లో విడుదలైంది. 'యువర్స్ ఫ్రాంక్లీ విశాల్' పాడ్‌కాస్ట్‌లో విశాల్ మాట్లాడారు. పలు సినిమా విశేషాలు పంచుకున్న ఆయన.. అవార్డులపై నమ్మకం లేదని అభిప్రాయం వ్యక్తం చేశారు. ''జాతీయ పురస్కారాలు సహా నేను అవార్డులను నమ్మను. జ్యూరీగా ఉండే ఏడెనిమిది మంది బెస్ట్ యాక్టర్, బెస్ట్ మూవీని ఎలా డిసైడ్ చేస్తారు? ఓ సర్వే నిర్వహించి ప్రేక్షకుల అభిప్రాయాలు సేకరించాలి. అలా చేయడం ముఖ్యం. నాకు అవార్డు రాలేదనే ఉద్దేశంతో ఇదంతా చెప్పడం లేదు. ఒకవేళ నాకు ఏదైనా అవార్డు వచ్చినా దాన్ని డస్ట్‌బిన్‌లో వేస్తా. అది బంగారంతో తయారు చేయించిందైతే.. దాన్ని అమ్మేసి, వచ్చిన డబ్బును ఛారిటీకి విరాళం ఇస్తా'' అని పేర్కొన్నారు.

సినిమాల్లో ఎంత కష్టమైన స్టంట్స్ అయినా చేస్తానని, డూప్‌తో చేయించడం తనకు ఇష్టం ఉండదని తెలిపారు. యాక్షన్ చిత్రీకరించే క్రమంలో గాయాలు కాగా ఇప్పటి వరకూ తనకు 119 కుట్లు పడ్డాయని తెలిపారు. ఈ పాడ్‌కాస్ట్ ప్రోమో శనివారం ఉదయం యూట్యూబ్‌లో విడుదల కాగా.. ప్రస్తుతం ఫుల్ ఎపిసోడ్ స్ట్రీమింగ్ అవుతోంది. 'మకుటం', 'తుప్పరివాలన్ 2' చిత్రాలతో బిజీగా ఉన్న విశాల్.. సుందర్ సి. దర్శకత్వంలో త్వరలోనే ఓ సినిమా చేయనున్నారని సమాచారం.




Printed, Published and Owned by SITARALLA SRIRAMULU and Printed at M/s SRI DIVYA PRINTERS, Plot No. 33 & 34, 2nd Floor, Vasthu Colony, LB Nagar, Ranga Reddy, Telangana - 500074 and Published at H.No. 10-1-101/10. Bhagya Nagar Colony, Lingojiguda, Saroornagar, Ranga Reddy, Telangana - 500035. EDITOR: GATTIMI SATISH KUMAR, RNI. No. TELTEL/2015/62524. Cell: 9966443465